**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం







JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:171 | మంగళవారం జనవరి 13, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# తెలంగాణ ప్రాజెక్టులకు

## నేనెప్పుడూ అడ్డు చెప్పలేదు: ఏపీ సీఎం చంద్రబాబు



- అమరావతి: ఇది కేవలం నగరం మాత్రమే కాదు, ఒక స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని సీఎం పేర్కొన్నారు. గతంలో జరిగిన హేళనలను తిప్పికొడుతూ, అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నట్లు తెలిపారు.
- పోలవరం: ఈ ప్రాజెక్టు పూర్తయితే దక్షిణ భారతదేశంలో ఏ రాష్ట్రం కూడా ఆంధ్రప్రదేశ్‌తో పోటీ పడలేదని ధీమా వ్యక్తం చేశారు.
- నల్లమలసాగర్: రాయలసీమ మరియు ప్రకాశం జిల్లాల దాహార్తిని తీర్చే ఈ ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని, మిగులు జలాలను వాడుకోవడం వల్ల అందరికీ మేలు జరుగుతుందని స్పష్టం చేశారు.

అమరావతి: రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టామని.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించామని సీఎం చంద్రబాబు అన్నారు. 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని.. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామన్నారు. సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సీఎం సమీక్ష నిర్వహించారు. జీఎస్‌డీపీ, ఆర్టీజీఎస్, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర అంశాలపై చర్చించారు. తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ చేశామని సీఎం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా 3.5కోట్ల మంది మహిళలు ప్రయాణాలు చేశారని.. దీనికోసం ఇప్పటి వరకు రూ.1,114 కోట్ల వ్యయం చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 46లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు ఖాతాల్లో వేశామని వివరించారు. ఏడాదిన్నరలో 50వేల కోట్ల మేర పింఛన్లు అందించడంతో సంక్షమంలో కొత్త మైలురాయిని సాధించామని సీఎం పేర్కొన్నారు. అమరావతిని శ్మశానం, ఎడారి అని గతంలో హేళన చేశారని.. కానీ ఇదో స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని చంద్రబాబు చెప్పారు. పేజి 2లో ▶

# అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్..

## పతంగి ఎగురవేసిన ప్రధాని మోదీ

ప్రధాని నరేంద్రమోదీ సోమవారం అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించారు. జర్మనీ ఛాన్స్‌లర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో కలిసి ఈ వేడుకలో పాల్గొన్నారు. ప్రస్తుతం గుజరాత్ పర్యటనలో ఉన్న మోదీ.. అహ్మదాబాద్‌లోని సబర్మతి నదీతీరంలో జరుగుతోన్న ఈ ఫెస్టివల్‌లో ఛాన్స్‌లర్‌తో కలిసి కైట్ ఎగురవేశారు. ఈ ఉత్సవంలో 50 దేశాలకు చెందిన ఔత్సాహికులు పాల్గొన్నారని గుజరాత్ ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో హనుమాన్ పతంగి ఆకర్షణగా నిలిచింది. గత ఏడాది ఈ ఫెస్టివల్‌కు 3.83 లక్షల మంది సందర్శకులు వచ్చారు. ఈ ఏడాది ఆ సంఖ్య 5 లక్షలకు వరకు ఉండొచ్చని తెలుస్తోంది. ఇక్కడికి వచ్చేవారు ధోలవీర, ఐక్యతా విగ్రహాన్ని కూడా సందర్శిస్తున్నారని, దీనివల్ల రాష్ట్ర పర్యాటకానికి ఊతం లభిస్తోందని పేర్కొంది.



# యూటర్న్ తీసుకుని సూచీలు రయ్ రయ్..

## గంటలో స్టాక్ మార్కెట్‌లో మారిన సీన్

ముంబయి: అమెరికా టారిఫ్ భయాలు.. విదేశీ మదుపర్ల అమ్మకాలతో ఉదయం భారీ నష్టాల్లో మొదలైన సూచీలు.. అనూహ్యంగా యూటర్న్ తీసుకున్నాయి. దాదాపు 700 పాయింట్లకు పైగా నష్టపోయిన సెన్సెక్స్.. 25,500 దిగువకు వెళ్లిన నిఫ్టీ.. మళ్లీ లాభాల బాట పట్టాయి. అదీ కేవలం గంట వ్యవధిలోనే. అంతలా మార్కెట్‌ను ప్రభావితం చేశారు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్. అంబాసిడర్‌గా సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా

పేజి 2లో ▶



## రిట్ విషయంలో సీఎం రేవంత్ తీరును ప్రజాక్షత్రంలో ఎండగడతాం: హరీశ్ రావు

నిజస్వరూపం బయటపడింది: గతంలో పాలమూరు ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం అడ్డంకులు సృష్టించిందని, ఇప్పుడు రేవంత్ రెడ్డి మాత్రం తెలంగాణ హక్కులను ఏపీకి దారదత్తం చేస్తున్నారని ధ్వజమెత్తారు.

చర్చల వెనుక మర్మం: "కోర్టులు వద్దు.. చర్చించుకుందాం" అని రేవంత్ రెడ్డి అనడం వెనుక ఉద్దేశం తెలంగాణ నీటి హక్కులను ఏపీకి అప్పగించడమేనా? అని ప్రశ్నించారు.


2లో

## శిర్డీ సాయినాథుడ్ని దర్శించుకున్న మంత్రి లోకేశ్ దంపతులు



అమరావతి: శిర్డీలోని సాయినాథుడ్ని ఏపీ మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి దర్శించుకున్నారు. సాయిబాబాకు నిర్వహించే కాగడ హారతి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. మంత్రి లోకేశ్ దంపతులకు ఆలయ ట్రస్ట్ సభ్యులు, అధికారులు స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. హారతి అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను వారికి అందజేశారు. మంత్రి లోకేశ్ వెంట ఎమ్మెల్యే పులివర్తి నాని తదితరులు ఉన్నారు.

## రాజకీయ పార్టీగా ఉండేందుకు వైకాపాకు అర్హత లేదు: పార్థసారథి


2లో

## పండుగ రద్దీ వేళ 12 జన్‌సాధారణ్ ప్రత్యేక రైళ్లు .. రూట్.. టైమింగ్స్ ఇవే!


2లో

# యూరియా ఇవ్వని వ్యక్తి..

## యూరియా ఇవ్వని వ్యక్తి..

## పాలమూరును సస్యశ్యామలం చేస్తారా?:

## సీఎం రేవంత్‌పై కేటీఆర్

- పరిశ్రమల తరలింపు: గత ప్రభుత్వ హయాంలో తాము తెచ్చిన 14 పరిశ్రమలు ఇప్పుడు రేవంత్ రెడ్డి తీరు వల్ల రాష్ట్రం నుంచి వెళ్లిపోయే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ ఆరోపించారు.
- యూరియా మరియు రైతుల సమస్య: రైతులకు కనీసం యూరియా కూడా అందించలేకపోయిన వ్యక్తి, పాలమూరును సస్యశ్యామలం చేస్తామనడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.


2లో

## ఆత్రేయపురంలో 'సంక్రాంతి' సందడి.. ప్రారంభమైన పడవల పోటీలు



రావులపాలెం పట్టణం: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురంలో సంక్రాంతి సంబరాలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మూడు రోజుల పాటు 'సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ' పేరిట వివిధ పోటీలకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. తొలిరోజు ఈత, రంగవల్లుల పోటీలు, ఫుడ్ ఫెస్టివల్ జరిగాయి.

## పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకూ ఉపయోగం: మంత్రి నిమ్మల



అమరావతి: తెలుగు రాష్ట్రాలు సోదరభావంతో అభివృద్ధి చెందాలన్నది ఏపీ సీఎం చంద్రబాబు ఆకాంక్ష అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పోలవరం - నల్లమల సాగర్‌కు ఎలాంటి అభ్యంతరాలు చెప్పొద్దని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఏడాది కూడా 4,600 టీఎంసీల నీరు సముద్రంలో కలిసిందని గుర్తు చేశారు.

పేజి 2లో ▶

## నీతిఆయోగ్ సూచనలతో ఉపాధి హామీ పథకంలో మార్పులు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



# ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి... అదనపు కలెక్టర్ డి.వేణు

**జన సముద్రం న్యూస్ : జనవరి 12**

**( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**



అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాచినపల్లి గ్రామపంచాయతీలో మెజార్టీ లేకున్నా ఉప సర్పంచ్ ఎన్నిక

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జన సముద్రం న్యూస్ జనవరి 12,**



మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండలం, కాచినపల్లి గ్రామపంచాయతీలో ఉప సర్పంచ్ ఎన్నిక విషయంలో గ్రామపంచాయతీ మొత్తం 8 వార్డులు. మెజార్టీ లేకుండా ఉపసర్పంచిని ఎన్నిక అయినట్లు రిటర్నింగ్ అధికారి సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. మెజార్టీ వార్డు సభ్యులు ఉప సర్పంచి ఎన్నికను రద్దుచేసి నూతన ఉపసర్పంచ్ ని ఎన్నుకోవాలని జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశారు. ఎన్నికను సవాల్ చేస్తూ కోర్టులో కేసు వేశారు. చింత శ్రీరామ్ ఏడో వార్డు, కొట్టం సావిత్రి ఐదో వార్డు, బానోతు సోని ఎనిమిదవ వార్డు, బానోత్ కుమారీ మూడో వార్డు, ఆలం కృష్ణవేణి నాలుగో వార్డ్,ఆలం కృష్ణ బయ్యారం మండల అధ్యక్షుడు తుడుం దెబ్బ, బొల్లి మల్సూర్, బొమ్మల పాండురాజు, భానుతు రాంబాబు, కిషన్, హరీష్ బాబు, రాజు, సుమన్, కొట్టి శ్రీరామ్, యాప పెద్ద పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి63 పై మరమ్మత్తులు,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 12:**





నిజామాబాద్ నుండి జగదల్పూర్ వరకు ఉన్న నేషనల్ హైవే 63 పై భీమారం వద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతలను పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భీమారం ఎస్సై కె. శ్వేత, జాతీయ రహదారి కాంట్రాక్ట్ సంస్థతో కలసి సోమవారం రోజున రహదారిపై మరమ్మత్తులు చేపట్టారు, భీమారం ఎస్సై కె. శ్వేత మాట్లాడుతూ జాతీయ రహదారి కావడంతో నిరంతరం వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకుని గుంతలను పూడ్చడం జరిగిందని, వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు నెమ్మదిగా వెళ్లాలని సూచించారు, ఈ కార్యక్రమంలో రోడ్డు నిర్మాణ సంస్థ మధుకన్, కంపెనీ ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎన్నికల ప్రక్రియలో బాల కార్మికులను వినియోగిస్తే కఠిన చర్యలు,

**మంచిర్యాల జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 12, 2026:**




మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో బాల కార్మికులను వినియోగిస్తే ఎన్నికల సంఘం, బాలల పరిరక్షణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు తమ ఎన్నికల ప్రచారంలో భాగంగా గోడప్రతుల అతికింపు, ఫ్లెక్సీల ఏర్పాటు, కరపత్రాల పంపిణీ, ప్రచార సమయంలో ప్ల కార్డుల ప్రదర్శన, సభలలో, సమావేశాలలో బాలబాలికలచే పనులు చేపించినా, బాల కార్మికుల ప్రమేయం కనిపించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిబంధనలను అనుసరించి సజావుగా సాగేలా సహకరించాలని తెలిపారు.

## నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 12:**



పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంకుషాపూర్ ఎస్టీ కాలనీలో విద్యుత్ స్తంభాలు లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకుపోవడంతో వెంటనే విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించడంతో సోమవారం రోజున విద్యుత్ స్తంభాల ఏర్పాటు పనులను ప్రారంభించినట్టు పోలంపల్లి సర్పంచ్ దర్శనాల ప్రమీల-రమేష్ అన్నారు, సర్పంచ్ ప్రమీల -రమేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికల అప్పుడు గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించినట్టు, పోలంపల్లి సర్పంచిగా గెలిచిన వెంటనే ప్రజలకు ఏమైతే ఇబ్బందులు ఉన్నాయో వాటిని పరిష్కరిస్తున్నట్టు తెలిపారు, కార్యక్రమంలో పోలంపల్లి ఉపసర్పంచ్ కెమెర నరేందర్, వార్డు సభ్యులు రాజన్న, శ్రీలత, మాజీ సర్పంచ్ రాజం పాల్గొన్నారు

# యూరియా ఇవ్వని వ్యక్తి.. పాలమూరును సస్యశ్యామలం చేస్తారా?: సీఎం రేవంత్‌పై కేటీఆర్

**మొదటి పేజీ తరువాయి**

మహబూబ్‌నగర్: బీఆర్ఎస్ హయాంలో పెట్టిన పరిశ్రమలకు ఇప్పుడు రిబ్బన్లు కట్ చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. మహబూబ్‌నగర్‌లో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం జరిగింది. మహబూబ్‌నగర్‌లో ఐటీ హబ్ పెట్టి 14 పరిశ్రమలు తెస్తే ఇప్పుడు పారిపోయేలా చేశారని కేటీఆర్ ఆరోపించారు. పాలమూరు రైతన్నలను రేవంత్‌రెడ్డి ఎండపెడుతున్నారని విమర్శించారు. యూరియా ఇవ్వని వ్యక్తి పాలమూరును సస్యశ్యామలం చేస్తామంటున్నారంటూ ఎద్దేవా చేశారు.

"కృష్ణా జలాలు మన వద్ద ఉన్నప్పుడే తీసుకుంటే కిందకు వెళ్లవు. ఈ విషయంలో పాత బాస్‌కు కోపం రావద్దు.. కేసీఆర్‌కు పేరు రావద్దనేది రేవంత్ ఆలోచన. రేవంత్ రెడ్డి నిజాయతీ గల మోసగాడు. ప్రజలు మోసగాళ్లనే నమ్ముతారని రేవంత్ చెప్పేవారు. పదేపదే మోసపోతే ప్రజలదే తప్పు అవుతుంది. అభివృద్ధి పనులకు డబ్బులు లేవని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెబుతున్నారు. డబ్బులు మూటలు కట్టి దిల్లీకి పంపితే రాష్ట్రంలో పనులకు ఎలా వస్తాయి? ఆంధ్రా కాంట్రాక్టర్లకు సీఎం పెద్దపీట వేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యేనే అంటున్నారు. తమ ప్రభుత్వం వస్తుందో? రాదో? తెలియదు. హామీ ఇవ్వనని జూపల్లి చెప్పారు. హామీలు, పథకాల అమలు గురించి ప్రశ్నిస్తే దూషిస్తున్నారు. అదృష్టం బాగుండి రేవంత్ సీఎం అయ్యారు" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

ఇప్పుడు గుర్తులు ఉంటాయ్..

"సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ గుర్తు లేకుండా ఎన్నికలు జరిగాయి. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తు ఉంటుంది. మున్సిపల్ ఎన్నికల్లో మన పార్టీ సత్తా ఏంటో చూపించాలి. కేవలం కేసీఆర్, కారు గుర్తును మాత్రమే గుర్తు పెట్టుకోవాలి. అన్నీ ఆలోచించే అభ్యర్థిని బీఆర్ఎస్ నిలబెడుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేకపోయినా కేసీఆర్ ఉంటారని ప్రజలు భావించారు. ఎమ్మెల్యేలు లేకుంటే కేసీఆర్ ఎలా ఉంటారనే లాజిక్ మరిచారు. అందుకే, మళ్లీ తప్పు చేయకుండా, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలి. రెండేళ్ల తర్వాత కేసీఆర్ అధికారంలోకి వచ్చాకే అభివృద్ధి పనులు పరుగులు పెడతాయి. కొడంగల్ సహా 14 స్థానాల్లో కాంగ్రెస్‌ను ఈసారి ప్రజలు బొందపెడతారు. జిల్లాలను ముట్టుకుంటే అగ్గి రగులుతుంది. కాంగ్రెస్‌ను దహించివేస్తుంది" అని కేటీఆర్ అన్నారు.

# పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకూ ఉపయోగం: మంత్రి నిమ్మల

**మొదటి పేజీ తరువాయి**

పోలవరం దగ్గర వరదనీరు వాడుకోకుంటే నీళ్లన్నీ సముద్రం పాలవుతాయని అన్నారు. "గోదావరిలో పుష్కలంగా నీరుందనే కాళేశ్వరానికి మేం అభ్యంతరం చెప్పలేదు. పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకు కూడా ఉపయోగం ఉంది. ఏపీకి సరిపోగా నీరు మిగిలితే తెలంగాణ కూడా వాడుకోవచ్చు. అందుకే, పోలవరం - నల్లమల సాగర్ వల్ల తెలంగాణకూ నష్టం లేదని చెబుతూనే ఉన్నాం. సముద్రంలో కలిసే 3 వేల టీఎంసీల్లో 200 టీఎంసీలు వాడుకుంటామన్నాం. గత 50 ఏళ్లలో గోదావరి నుంచి 1.53 లక్షల టీఎంసీలు సముద్రంలో కలిశాయి" అని నిమ్మల వెల్లడించారు.

## 11వ డివిజన్ అధ్యక్షుడు మోదుగు బాబురావు ఆధ్వర్యంలో తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందినమ్మ లకు క్షరాభిషేకం

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 12,**



మధిర మున్సిపల్ అభివృద్ధి కి 15 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసిన మల్లు భట్టి విక్రమార్కకు 11వ వార్డులో డివిజన్ బాధ్యులైన మోదుగు బాబురావు ఆధ్వర్యంలో ఘనంగా క్షరాభిషేకం చేశారు

అంతేకాకుండా ఎస్సీ కాలనీ పెద్దలు భట్టి గారికి శ్మశాన వాటిక విషయమై వివరించగా ఆ కృషి ఫలితంగా మధిర లోని ఎస్సీ కాలనీకు కొత్త మరియు పాత స్మశానవాటికలను అభివృద్ధి కొరకు కూడా 94.80 లక్షలు మంజూరి పట్ల అభినందనలు తెలియజేశారు రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి కి పాటుపడుతున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గారి పట్ల ఎస్సీ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

11వ డివిజన్ అధ్యక్షుడు మోదుగు బాబురావు ఆధ్వర్యంలో క్షరాభిషేకం కార్యక్రమం లో మోదుగు శ్యామ్ గద్దల నాగరాజు నన్నెపోగు శ్రీను గద్దల వెంకటేశ్వర్లు దుబాసి బుజ్జిబాబు గట్టిగుండె చంటి నన్నెపోగు అనమయ్య జువ్వాజి యేసోబు పార్షపు హెనోకు పార్టీ పెద్దలు యూత్ నాయకులు మరియు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## మన ఊరు -- మన స్వచ్ఛత ప్రతి ఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**జన సముద్రం న్యూస్,:**





యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలం మదనపల్లి గ్రామంలో "మన ఊరు -- మన స్వచ్ఛత" కార్యక్రమం ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ సెక్రటరీ, వార్డు సభ్యులు, పాలకవర్గం ప్రతినిధులు, అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే . శ్రీ బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి గ్రామస్తుడి నైతిక బాధ్యత అని పేర్కొన్నారు. మన ఊరు -- మన స్వచ్ఛత అనే ఆలోచన ఎంతో మంచిదని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి నుంచి గ్రామం వరకు పరిశుభ్రత పాటించాలని సూచించారు.

మదనపల్లి గ్రామం చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్న ఎమ్మెల్యే గారు, ఆలేరు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు మదనపల్లిని ఆదర్శంగా తీసుకుని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

# తెలంగాణ ప్రాజెక్టులకు నేనెప్పుడూ అడ్డు చెప్పలేదు: ఏపీ సీఎం చంద్రబాబు

**మొదటి పేజీ తరువాయి**

అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామన్నారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని.. అది పూర్తయితే దక్షిణ భారతంలో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదని చెప్పారు. నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదన్నారు. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆ రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టినప్పుడు తానెప్పుడూ అడ్డు చెప్పలేదని సీఎం గుర్తుచేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టును త్వరలోనే జాతికి అంకితం చేస్తామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాపాడుకున్నామని వివరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని.. ఆ ప్లాంట్‌ను నిలబెట్టి తీరుతామన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని తెలిపారు. పెట్టుబడులకు డెస్టినేషన్‌గా రాష్ట్రం మారిందన్నారు. ఎస్ఐపీబీ ద్వారా రూ.8.74లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని.. వాటి ద్వారా కూడా పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయన్నారు.

# రిట్ విషయంలో సీఎం రేవంత్ తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడతాం: హరీశ్ రావు

**మొదటి పేజీ తరువాయి**

హైదరాబాద్: పోలవరం - నల్లమల సాగర్‌కు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. సీఎం రేవంత్ నిజస్వరూపం, ద్రోహబుద్ధి సుప్రీంకోర్టు సాక్షిగా బట్టబయలైందన్నారు. గతంలో పాలమూరు ప్రాజెక్టుపై రైతులతో ఏపీ రిట్ వేయించి స్టే తెచ్చుకుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ సర్కార్ విచారణార్హత లేని పిటిషన్ వేసి రాష్ట్రానికి అన్యాయం చేసిందని ఆరోపించారు. తెలంగాణ నీటి హక్కులను ఏపీకి ధారాదత్తం చేస్తూ రేవంత్ రెడ్డి ద్రోహం చేస్తున్నారని విమర్శించారు.

"రిట్ ఉపసంహరించుకుని సివిల్ సూట్ ఫైల్ చేస్తామని తెలంగాణ ప్రభుత్వం అంటోంది. దీంతో పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టు కట్టుకోవడానికి ఏపీకి గడువు ఇచ్చినట్లైంది. నాలుగు రాష్ట్రాల వాదనలు వినడమనేది ఏళ్లు గడిచినా ముగియని కథే. ఈలోగా ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టు పనులను పూర్తి చేసుకుంటుంది. తెలంగాణ నీటి హక్కులను కాలరాస్తూ ఏపీ నీళ్లు తరలించుకుపోతుంది. సుప్రీంకోర్టులో బలహీన రిట్.. సంక్రాంతి వేళ చంద్రబాబుకు రేవంత్ ఇచ్చిన గిఫ్ట్. టెండర్ చివరి తేదీ తర్వాత కోర్టుకు వెళ్లి నల్లమల సాగర్‌కు పరోక్షంగా రేవంత్ అంగీకరించారు. పసలేని రిట్ వేసి సంపూర్ణంగా నల్లమల సాగర్‌కు మద్దతు ఇచ్చారు. పంచాయితీలు, కోర్టులు వద్దు.. చర్చించుకుందామన్న రేవంత్ మాటల ఆంతర్యమేంటి? తెలంగాణ నీటి హక్కులను గుంపగుత్తగా ఏపీకి అప్పజెప్పడమేనా చర్చల లక్ష్యం. రేవంత్ రెడ్డి.. గురు దక్షిణ కోసం ద్రోహం చేస్తుంటే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు. రేవంత్ రెడ్డి దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడతాం. తెలంగాణ నీటి హక్కుల కోసం పోరాడుతాం" అని హరీశ్ రావు తెలిపారు.

# యూటర్న్ తీసుకుని సూచీలు రయ్ రయ్..

**మొదటి పేజీ తరువాయి**

ఆయన చేసిన వ్యాఖ్యలు మార్కెట్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

భారత్- అమెరికా కీలక భాగస్వాములని సెర్గియో వ్యాఖ్యానించారు. మిత్రులన్నాక అభిప్రాయ భేదాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జనవరి 13న ఇరు దేశాల మధ్య తదుపరి దశ వాణిజ్య చర్చలు ఉంటాయని చేసిన వ్యాఖ్యలు మార్కెట్‌కు బూస్ట్ ఇచ్చాయి. దీంతోపాటు సిలికాన్ సరఫరా కోసం అమెరికా నేతృత్వంలో వ్యూహాత్మకంగా ఏర్పాటైన ప్యాక్స్‌సిలికాన్ కూటమిలోకి భారత్‌ను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొనడం పాజిటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. దీంతో ఐదు రోజుల వరుస నష్టాల నుంచి మార్కెట్లు గట్టెక్కాయి. సెన్సెక్స్ కనిష్ఠాల నుంచి దాదాపు 1100 పాయింట్ల మేర రికవర్ అయ్యింది.

**సూచీల గమనం ఇలా..**

సెన్సెక్స్ ఉదయం 83,435.31 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,576.24) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 82,861.07 వద్ద కనిష్ఠాన్ని తాకింది. సెర్గియో గోర్ ప్రకటన తర్వాత లాభాల బాట పట్టిన సూచీ.. ఇంట్రాడేలో 83,962.33 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 301.93 పాయింట్ల 83,878.17 వద్ద ముగిసింది. 25,473.40 వద్ద కనిష్ఠాన్ని తాకిన నిఫ్టీ.. ఇంట్రాడేలో 25,813.15 వద్ద గరిష్ఠానికి చేరుకుంది. చివరికి 106.95 పాయింట్ల లాభంతో 25,790.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 90.16గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఏషియన్ పెయింట్స్, ట్రెంట్, ఎస్‌బీఐ, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, బీఈఎల్, ఎల్అండ్‌టీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ షేర్లు మాత్రమే నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 63.02 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు రికార్డు స్థాయిలో 4,589 డాలర్ల వద్ద కొనసాగుతోంది.15న సెలవు: మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌కు ఈ నెల 15వ తేదీన సెలవు రానుంది. ఈక్విటీ, డెరివేటివ్స్, కమొడిటీ, ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీట్స్ కార్యకలాపాలు నిలిచిపోనున్నాయని ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజీలైన బీఎస్ఈ, ఎన్ఎస్ఈ వెల్లడించాయి.

# రాజకీయ పార్టీగా ఉండేందుకు వైకాపాకు అర్హత లేదు: పార్థసారథి

**మొదటి పేజీ తరువాయి**

అమరావతి: తిరుమలలో వైకుంఠ ద్వారా దర్శనాలు చక్కగా నిర్వహించామని ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. దర్శనాలు సమర్థంగా నిర్వహించామనే విషయాన్ని వైకాపా తట్టుకోలేపోతుందని విమర్శించారు. తిరుమలలో అపవిత్రం జరిగిందని దుష్ప్రచారం చేసేందుకు కుట్ర పన్నారని మండిపడ్డారు. కుట్రలు పన్నినవారంతా పోలీసులకు చిక్కారని, నిందితులు భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరులని తిరుపతిలో చెప్పుకొంటున్నారని తెలిపారు.

# పండుగ రద్దీ వేళ 12 జన్‌సాధారణ్ ప్రత్యేక రైళ్లు.. రూట్..టైమింగ్స్ ఇవే!

**మొదటి పేజీ తరువాయి**



సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో రైల్వే అధికారులు మరికొన్ని ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చారు. విశాఖ-విజయవాడ మధ్య 12 జన్‌సాధారణ్ (అన్ రిజర్వుడ్) రైళ్లను నడుపుతున్నట్లు ప్రకటించారు. జనవరి 12, 13, 14, 16, 17, 18 తేదీల్లో ఈ రైళ్లు సర్వీసులందించనున్నాయి. విశాఖ - విజయవాడ జన్‌సాధారణ్ ఎక్స్‌ప్రెస్ (08567) రైలు నిర్ణీత తేదీల్లో విశాఖలో ఉదయం 10 గంటలకు బయల్దేరి సాయంత్రం 4 గంటలకు విజయవాడ చేరుకోనుంది. అలాగే, విజయవాడ - విశాఖ ప్రత్యేక రైలు (08568) విజయవాడలో సాయంత్రం 6.30 గంటలకు బయల్దేరి రాత్రి 12.35 గంటలకు విశాఖ చేరుకోనుంది. ఈ ప్రత్యేక రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, యలమంచిలి, తుని, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తాడేపల్లిగూడెం, ఏలూరు, గన్నవరం స్టేషన్ల మీదుగా రాకపోకలు కొనసాగించనున్నాయి.

# జిల్లాలో యూరియా కొరత లేదు (571) కేంద్రాల ద్వారా రైతులకు సరఫరా,

**●రెండు లక్షల 23వేల 53 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ,**

**●ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిలో రాష్ట్రంలో 5వ స్థానంలో జిల్లా,**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 12

మహబూబాబాద్

జిల్లా లో యూరియా కొరత లేదనీ (571) కేంద్రాలు అందులో (112), ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, రైతు సేవ ఆగ్రోస్, హక్క సెంటర్, ఒడిసెమ్) ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రాలు, (439) ప్రవేట్ డీలర్స్, సహకార శాఖ అదనపు కేంద్రాలు (20) ప్రతీ కేంద్రానికి మూడు సేల్స్ పాయింట్ల ద్వారా రైతులకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని, ఇప్పటివరకు సుమారు 30 వేల మెట్రిక్ టన్నులు సరఫరా చేసినట్లు, జనవరి మాసంలో 10 వేల మెట్రిక్ టన్నులు, సరఫరా చేయడం జరిగిందని, ఇంకా 4 వేల మెట్రిక్ టన్నులు జిల్లాలో రైతులకు అందుబాటులో ఉందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయడం జరుగుతుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సరిత తెలిపారు,

**25- 26 సంవత్సరం ఖరీఫ్ సీజన్లో**



2 లక్షల 89 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం లక్ష్యంకాగా ఇప్పటికే 2 లక్షల 25 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం ఐకెపి (73), ప్రాథమిక సహకార సంఘాలు (167), గిరిజన కార్పొరేషన్ (12), మెప్మా (1), మొత్తం (253), కేంద్రాల ద్వారా 44 వేల 789 మంది రైతుల నుండి సేకరించి సుమారు 537 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమచేయడం జరుతుందని, బోనస్ 104.39 కోట్ల బోనస్ నిధులు

రైతుల ఖాతాల్లో జమచేయడం జరుతుందని, జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి రమేష్, మేనేజర్ కృష్ణవేణి తెలిపారు,

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతిలో రాష్ట్రంలో 5వ స్థానంలో జిల్లా ఉందని జిల్లాలో 10670 లక్ష్యం కాగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం కమిటీ ప్రభుత్వ సూచనల ప్రకారం (10181), మంజూరు చేయడం జరిగిందని, మిగిలిన ఇండ్లు పరిశీలనలో ఉన్నాయని, మార్కవుట్ చేసినవి (8481), బెస్మిట్ వరకు వచ్చినవి, (7336), గోడల వరకు వచ్చినవి (4892), స్లాబ్ వరకు వచ్చినవి (2667), పూర్తి స్థాయిలో గృహ నిర్మాణం పూర్తి చేసి ప్రవేశం జరిగినవి (37), వివిధ దశల్లో ఉన్న నిర్మాణాలకు సుమారు 150 కోట్ల 74 లక్షల నిధులు లబ్ధిదారులకు చెల్లించడం జరిగిందని, రాష్ట్రవ్యాప్తంగా జిల్లా 86% పురోగతితో ఐదో స్థానంలో నిలిచిందని అందులో,

డోర్నకల్ నియోజకవర్గంలో 91 శాతం, మహబూబాబాద్ నియోజకవర్గం 89, శాతం, ములుగు నియోజకవర్గం 61 శాతం, పాలకుర్తి 88, శాతం, ఇల్లందు నియోజకవర్గ 87 శాతం, ఉందని, ఆగస్టు, సెప్టెంబర్ మాసంలో రెండవ స్థానం, అక్టోబర్ మాసంలో మూడవ స్థానం, నవంబర్ డిసెంబర్ మాసాల్లో రాష్ట్ర వ్యాప్తంగా 5వ స్థానంలో వివిధ దశల్లో ఉన్నందుకు గాను రాష్ట్ర హౌసింగ్ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్ జిల్లాను ప్రశంసించారని హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ హనుమాన్ నాయక్ తెలిపారు,

సోమవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని సరిత, పౌరసరఫరాల శాఖ అధికారి, రమేష్,మేనేజర్ కృష్ణవేణి, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు హన్మనాయక్ లు మాట్లాడారు...

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, జిల్లాస్థాయి ప్రత్యేక అధికారుల నిత్య పర్యవేక్షణలో జిల్లాలో యూరియా పంపిణీ, ధాన్యం కొనుగోలు నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం అమలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందని, యూరియా పంపిణీ కేంద్రాలలో రైతులకు కావాల్సిన ఏర్పాట్లు త్రాగునీరు టెంట్లు చైర్స్, అదనపు క్యూలైన్లు తదితర సదుపాయాలను ఏర్పాటుచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సంబంధిత అధికారులు సోమవారం తెలిపారు,

## ఉమ్మడి వరంగల్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్‌గా గునిగంటి కమలాకర్

**●ప్రభుత్వం--గ్రామ పాలన మధ్య సమన్వయమే లక్ష్యం**

**●పంచాయతీ రాజ్ బలోపేతానికి సర్పంచ్‌ల సహకారం అవసరం**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 12

మహబూబాబాద్ జిల్లా

రంగారెడ్డి జిల్లాలోని పంచాయతీ రాజ్ ఛాంబర్‌లో తెలంగాణ పంచాయతీ రాజ్ సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సర్పంచుల చైతన్య సదస్సులో ఉమ్మడి వరంగల్ జిల్లా సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్‌గా గుండంరాజుపల్లి సర్పంచ్ గునిగంటి కమలాకర్ ను నియమించారు. తెలంగాణ పంచాయతీ రాజ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింపుల సత్యనారాయణ రెడ్డి ఈ నియామకాన్ని ప్రకటించారు..

ప్రజాపాలనలో ప్రభుత్వానికి పూర్తి సహకారం

గుండంరాజుపల్లి గ్రామంలో జన్మించిన



గునిగంటి కమలాకర్ కింది స్థాయి నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తూ గ్రామస్థాయిలో గుర్తింపు పొందారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు అర్హుల వరకు చేరేలా సర్పంచులు కీలక పాత్ర పోషించాలని ఆయన ఎప్పటికప్పుడు సూచిస్తున్నారు.

ప్రభుత్వ విధానాల అమలే ప్రాధాన్యం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సర్పంచిగా ఎన్నికై గ్రామాభివృద్ధికి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్లు, తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల అమలులో ప్రభుత్వానికి పూర్తిస్థాయిలో సహకరిస్తూ పనిచేస్తున్నారు.

సమన్వయంతో సమస్యల పరిష్కారం

కన్వీనర్‌గా ఎన్నికైన అనంతరం గునిగంటి కమలాకర్ మాట్లాడుతూ, ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజాహిత నిర్ణయాలకు సర్పంచ్‌ల మద్దతు కీలకమని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సర్పంచులు ఎదుర్కొంటున్న అంశాలను ప్రభుత్వ దృష్టికి సానుకూలంగా తీసుకెళ్లి, సమన్వయంతో పరిష్కారం సాధిస్తామని తెలిపారు. పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కవులు దాశరథి కృష్ణమాచార్యులు, రంగాచార్యులు జన్మించిన ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి జిల్లా స్థాయిలో కీలక బాధ్యత చేపట్టడం పట్ల ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# కోరికలు తీర్చే ఈదమ్మ మాంధాత మాతంగి

**●బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుంచి**

వెల్దండ,జనవరి,13 (జనసముద్రం న్యూస్)

కోరిన కోరికలు తీర్చే అమ్మగా ఈదమ్మ మాంధాత మాతంగి కొలవబడుతుంది వెల్దండ మండలంలోని చేర్కూర్ గ్రామ ప్రధాన కూడలి వెలసిన ఈదమ్మ మాంధాత మాతంగి అమ్మవారి ఉత్సవాలు ప్రతియేటా సంక్రాత్రి పర్వదిన పండుగకు ప్రారంభమై వారం రోజుల పాటు వైభవంగా జరుగుతాయి,ఈ ఉత్సవాలలో ప్రత్యేకించి 15న బండిశిడి, 16న బోనాలు, 17న బండ్లు మరియు సవారమా బోనాలు



జరుగుతాయి, ప్రత్యేకించి బండిశిడి లో భాగంగా ఎద్దులు లేని బండిని ఎంతో శోభయానంగా అలంకరించి బండికి మధ్యలో పొడుగంటి కర్రకు చివరన కడుపుతో ఉన్న గొర్రెను కట్టి ఈదమ్మ మాంధాత దేవాలయం చుట్టూ ప్రదక్షణ చేసి యధావిధిగా గొర్రెను మందలో వదిలిపెట్టడంతో గ్రామానికి మంచి జరుగుతుందని ప్రజల నమ్మకం,విశ్వాసం ముఖ్యంగా కోరిన కోరికలు తీర్చే అమ్మగా ఈదమ్మ మాందాత మాతంగిల ను కొలుస్తున్నారు,అదేవిధంగా ఉత్సవాలతోపాటు ఈనెల 14 నుంచి 16 వరకు శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మం గారి మరియు 15 నుంచి 17 వరకు శ్రీ రేణుక ఎల్లమ్మ బయలు నాటకలు జరగనున్నట్లు నిర్వాహకులు సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు గోలి బచ్చిరెడ్డి కుమారులు, ఉపసర్పంచ్ కొండలు తెలిపారు, ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు

## సీనియర్ జర్నలిస్ట్ మండల యాదగిరికి ' రాష్ట్రస్థాయి సర్వోత్తమ సేవ పురస్కారం' ప్రధానం.

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ జనవరి12

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మండల యాదగిరి గత 30 సంవత్సరాలుగా పత్రికా రంగంలో విశిష్ట సేవలు గుర్తించి వారికి ' రాష్ట్రస్థాయి సర్వోత్తమ సేవ పురస్కారం' ప్రధానం చేశారు. మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ప్రజాకవి నాగుల సత్యం గౌడ్ ఈ అవార్డుకు ఎంపిక చేయగా ఈ యొక్క అవార్డును హైదరాబాదులోని రవీంద్ర భారతి మెయిన్ హాల్లో .. పలు సంస్థల వ్యవస్థాపకులు, ఇంటర్నేషనల్ గ్లోబల్ ఈవెంట్ మరియు అంతర్జాతీయ భారత్ వరల్డ్ రికార్డ్ గ్రహీత కదరి వెంకటరమణరావు, ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ తెలంగాణ స్టేట్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ గుప్తా మరియు డాక్టర్



శివ నాగార్జున రెడ్డి, ఫిలిం ఆర్టిస్టు ఐశ్వర్య, డాక్టర్ పి. ఝాన్సీరామ్ లు శాలువా కప్పి, సర్వోత్తమ సేవా పురస్కారం అవార్డును ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమ నిర్వాహకులు, ఈ కార్యక్రమంకు వచ్చిన ముఖ్య అతిథి కోలేటి దామోదర్ గుప్తా, దైవజ్ఞ శర్మ, డాక్టర్ శివ నాగార్జున రెడ్డిలు మాట్లాడుతూ... గత 30 సంవత్సరాలుగా మండల యాదగిరి పత్రికా రంగంలో అందిస్తున్న నిస్వార్ధ, సామాజిక సేవలు వెలకట్టలేనివన్నారు. వృత్తి పరంగా ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని సమాజ శ్రేయస్సే లక్ష్యంగా 30 ఏళ్లుగా ఇలాంటి స్వార్థాన్ని ఆశించకుండా నిస్వార్ధంగా సేవా దృక్పథన్నే పరమార్థంగా భావించి తమ వంతు పాత్ర సమర్థవంతంగా పోషించి సమాజ సేవలో భాగస్వాములై ఆదర్శప్రాయంగా నిలుస్తున్నందుకు ఆయనను రాష్ట్రస్థాయి అవార్డుతో సత్కరించడం గర్వంగా ఉందన్నారు. మానవతా విలువలు పెంపొందించే దిశగా అహర్నిశలు కృషి చేయాలని నిరంతర సేవా తత్పరులుగా మారాలని ఆకాంక్షంచారు. యాదగిరి ఇలాగే జర్నలిస్టుగా మరిన్ని ఏళ్లపాటు సేవలందించి ప్రజలు ప్రభుత్వం చే గుర్తింపు పొంది మరెన్నో అవార్డులు, రివార్డులు, సత్కారాలు పొందాలని ఆకాంక్షంచారు. పత్రికా రంగంలో పాతికేళ్లకు పైగా సేవ చేసే ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం జీవనోపాధి, ఆర్థిక సహాయం కల్పించాలని ఈ సందర్భంగా అతిథులు సూచనలు చేశారు.

## వివేకానంద ఆశయాలే ప్రజాసేవకు పునాది: కుమ్మరి రాజు

**మేడ్చల్ మల్కాజిగిరి,**

జనవరి 12 , జన సముద్రం న్యూస్

స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా, వివేకానంద రైసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వీధి నంబర్ 28లో వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందుడు ప్రతి యువకుడికి స్ఫూర్తిదాయకమైన మహా పురుషుడని పేర్కొన్నారు. యువత తమలోని శక్తిని గుర్తించి, తమ కలలను సాకారం చేసుకునే దిశగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. రామకృష్ణ మఠ స్థాపన ద్వారా 'మందలో ఒకరిలా కాకుండా వందలో ఒకరిలా ఉండాలి'



అనే భావనను యువతలో నాటిన గొప్ప ఆధ్యాత్మిక నాయకుడు స్వామి వివేకానందుడని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో వివేకానంద రైసింగ్ సొసైటీ ప్రతినిధులు మహమ్మద్ రషీద్, జంగాల శ్రీరామ్ యాదవ్, నవీన్, పవన్, అభిరామ్, మహేష్ , పరశురాం, సాంబరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 10 టీవీ క్యాలండర్ ఆవిష్కరించిన ఎస్.పీ డా. శబరిష్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 12

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్పి క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ శబరిష్ చేతుల మీదుగా టెన్ టీవీ క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది.ఎస్పీ మాట్లాడుతూ ప్రజ సమస్యల పై నిత్యం వార్తలు స్వీకరిస్తున్న 10 టీవీ,ప్రజల పక్షన నిలుస్తున్నటువంటి టెన్ టీవీ రిపోర్టర్లకు శుభాకాంక్షలు తెలియపరచడం జరిగింది.

ఈ కార్యక్రమంలో 10 టీవీ రిపోర్టర్ ఇసంపెల్లి,సాయికుమార్,ఐ.జే.యు(ఐ జె యు ) జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి,టీ.యు.డబ్లు.జే.హెచ్ (టి యు డబ్ల్యు జే హెచ్ )143 కన్వీనర్ మద్దినేని గుట్టయ్య,కో



కన్వీనర్ గాడిపెల్లి శేఖర్,సీనియర్ రిపోర్టర్స్ పెనుకొండ రామారావు,గాడిపెల్లి యాదగిరి,గౌస్ పాషా,ఉమ్మగని మధు,చింతకుంట్ల యాకాంబ్రం,యాకన్న,సీతారాం నాయక్,జగన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఐడీఓసీలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు

జనసముద్రంన్యూస్ జనవరి 12 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య

చిత్రపటానికి పూల మాల వేసిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

స్వామి వివేకానంద జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూల మాలలు వేశారు

ఈ కార్యక్రమంలో సిరిసిల్ల వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు రాధాభాయ్ ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత డీవైఎస్ఓ రాందాస్ ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## అంతరించి పోతున్న అడవులను కాపాడుకుందాం....

**డాక్టర్.యాకేష్ దైద.....**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 12

మహబూబాబాద్ జిల్లా

హైదారాబాద్ డా. బి. ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో పోగ్రామ్ ప్రొడ్యూసర్.ఎలక్ట్రానిక్ మీడియా రిసోర్స్ ఉ రీసేర్చ్ సెంటర్ లో ఉద్యోగం చేస్తున్నా డాక్టర్ యాకేష్ దైద ను మర్యాద పూర్వకంగా వారి ఛాంబర్లో కలసి వారికి చామంతి మొక్కను ను అందజేసిన ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు. హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు. దైద. వెంకన్న.

**డాక్టర్ యాకేష్ మాట్లాడుతూ....**

ఇంతకు ముందు 33 శాతం అడవులు ఉండి వన్య ప్రాణులతో అడవులు ఎంతో హల్లాదకరంగా బాటసారులకు కనువిందు చేసే విదంగా ప్రకృతి అందాలు ఉండేవాని కాని ఈ రోజు అడవులు తగ్గి పొయ్యయని ఆవేదన వ్యక్తం చేశారు.దీని కోసం సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని అన్నారు. ఇప్పుడు మనం ఆరోగ్యంగా జీవించలి అంటే మనకు స్వచ్ఛమైన గాలి



అవసరం ఉందని మానవుడు ఎన్ని కోట్లు సంపాదించిన ఏసీలు పెట్టుకొని జీవిచొచ్చు గాని చెట్టు గాలి అంతా ఆక్సిజన్ ఇవ్వదని తెలిపారు. మీరు హైదరాబాద్ లో చూడండి మీకు ఏ గల్లిలోకి వెళ్లిన పచ్చని చెట్లుతో మీకు స్వాగతం పలుకుతాయి. కాని నేడు పల్లెల అరిస్తితి చుస్తే కొన్ని ఏండ్ల నాటి వృక్షలను కూకటి వేళ్ళతో తీసివేస్తున్నారని దీని వల్ల రాబోయే భావితరాకు స్వచ్ఛమైన గాలి అందే పరిస్థితి లేదని చెప్పారు.

## మధిర మున్సిపాలిటీ అభివృద్ధి కి నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 12,

తెలంగాణ డిప్యూటీ సీఎం ఆర్థిక శాఖ మంత్రి వర్యులు విద్యుత్ శాఖ మాత్యులు

మధిరనియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మల్లు భట్టి విక్రమార్క మధిర మున్సిపాలిటీ అభివృద్ధి కొరకు 15 కోట్ల నిధులు మంజూరు చేశారు అభివృద్ధి లో బాగంగా మా యొక్క మధిర మున్సిపాలిటీ ఎనిమిదో డివిజన్ ను కూడా చేర్చి ఎనిమిదో డివిజన్కి కూడా సిసిరోడ్లు కోసం నిధులు మంజూరు చేసినందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి మధిర కోరంపల్లి చంటి మధిర మున్సిపాలిటీ 8వ డివిజన్ అధ్యక్షుడు మరియు ఆయన మున్సిపాలిటీ డివిజన్ ప్రజానీకం కృతజ్ఞతలు తెలియజేసారు



## స్వామి వివేకానంద జయంతి వేడుకలు

వెల్దండ,జనవరి,13(జనసముద్రం న్యూస్)

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అఖిల భారతీయ విద్యా పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో వెల్దండ మండల కేంద్రంలోని వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, అనంతరం వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు,ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మాట్లాడుతూ స్వామి వివేకానందుడు ప్రతి యువకుడికి స్ఫూర్తిదాయకమైన మహా పురుషుడని పేర్కొన్నారు, యువత తమలోని శక్తిని గుర్తించి, తమ కలలను సహకారం చేసుకునే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో చరణ్,స్వామి,శివ,మణికంఠ, చరణ్ చారి,తదితరులు పాల్గొన్నారు



# విద్యారంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట ,

●రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్

జనవరి 12, 2026:





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధి కి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. సోమవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలికల వసతి గృహ భవనాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి భాగ్యవతి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదుల నిర్మాణం ఇతర అభివృద్ధి పనులు చేపట్టి విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేస్తుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి నాణ్యమైన విద్యా బోధన అందిస్తుందని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం కోటపల్లి మండలం కొల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మైనింగ్ ఎ.డి. జగన్మోహన్ రావు, కోటపల్లి మండల తహసిల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మాట్లాడుతూ రాష్ట్రంలో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో ఆన్ లైన్ లో మన ఇసుక వాహనం వెబ్ సైట్ ద్వారా ఇసుకను బుక్ చేసుకున్న వినియోగదారులకు తక్కువ ధరకు అధికారికంగా ఇసుకను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాతో ప్రభుత్వానికి పన్ను నష్టం జరుగుతుందని, సరైన విధంగా ఇసుకను అందించి ప్రభుత్వం పొందే పన్ను ద్వారా మరింత మంది అర్హులైన లబ్ధిదారులకు సంక్షమ పథకాలు అందించే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ లలో జిపిఎస్, డ్రోన్, సాటిలైట్ల ద్వారా ఇసుక త్రవ్వకాలు, రవాణా వ్యవస్థను పర్యవేక్షంచడం జరుగుతుందని తెలిపారు. సోషల్ మీడియాలో జరుగుతున్న అవాస్తవ ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని, వినియోగదారులకు సకాలంలో ఇసుకను తక్కువ ధరకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, ప్రభుత్వ అభివృద్ధి నిర్మాణాలకు ఇసుకను ఉచితంగా అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షమ పథకాలు అయిన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ, సన్న బియ్యం పంపిణీ ఇతర పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాలలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి మండలాల వారీగా ఆన్ లైన్ మన ఇసుక వాహనం బుకింగ్ ప్రకారం అందించడం జరుగుతుందని తెలిపారు. ముల్కల్ల ఇసుక రీచ్ నుండి మందమర్రి, క్యాతనపల్లి, ఇందారం ఇసుక రీచ్ నుండి జైపూర్, భీమారం, కొల్లూర్ ఇసుక రీచ్ నుండి కోటపల్లి, చెన్నూర్, వేమనపల్లి ప్రాంతాలకు నిబంధనల ప్రకారం ఇసుక అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ట్రాక్టర్లు రైతు పొలాల నుండి వెళ్ళినట్లయితే సంబంధిత రైతుకు నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి మన ఇసుక వాహనం ద్వారా సరఫరా చేయడంతో స్థానిక ట్రాక్టర్ నిర్వాహకులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మొదటిసారి జరిమానా, 2వ సారి వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చెన్నూర్ శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో 80లక్షల రూపాయల విలువైన వ్యవసాయ పరికరాలను రాయితీ క్రింద రైతులకు అందజేశారు. మండలంలోని కన్నెపల్లి, లంబాడిపల్లి ఐ.కె.పి. సెంటర్ గ్రౌండ్ లో నిర్వహించిన ముగ్గుల పోటీకిలకు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, చెన్నూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమీకృత కూరగాయల మార్కెట్ ను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తో కలిసి చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరానగర్ రంగవల్లుల పోటీలలో

●యువతలు పాల్గొనడం అభినందనయం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:





భువనగిరి పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ అరుంధతి యూత్ కమిటీ హాల్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పాల్గొని మహిళలు వేసిన ముగ్గులు అన్నిటిని పరిశీలించి ప్రకృతి ప్రతిబింబించే విధంగా చూడచక్కగా ముగ్గులు వేశారని అభినందించడం జరిగింది ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరుకాలం శ్రమించి పండించిన పంటను ఇంటికి దాన్యం తీసుకొని వచ్చి సంక్రాంతి పండుగ సందర్భంగా ఇంటిముందట వేసిన ముగ్గులలో నవధాన్యాలు పండ్లు వేసి గొబ్బెమ్మలు పెట్టి పూజలు నిర్వహించడం మన ఆనవాయితీగా మన పెద్దలు మనకు అందించిన సంస్కృతులు సాంప్రదాయాలు పద్ధతులను భావితరాలకు తెలియజేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏకార్యక్రమం నిర్వహించిన మొట్టమొదటిగా మహిళలతోనే మహిళలకు లబ్ధి చెందే విధంగా ప్రభుత్వ సంక్షమ కార్యక్రమాలు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రతి ఇంటికి 200 ఉచిత యూనిట్ల విద్యుత్ 500 రూపాయలకే వంట ఇంటి గ్యాస్ సిలిండర్ మహిళలకు వడ్డీ లేని రుణాలు దసరా పండుగ సందర్భంగా నాణ్యత కలిగిన చీరల పంపిణీ గత పది సంవత్సరాల నుండి గత పాలకులు వివాహం చేసుకున్న దంపతులకు రేషన్ కార్డు ఇవ్వకపోవడం వల్ల అనేక సంక్షమ పథకాలు ఎంతోమంది దూరమయ్యారని మన ప్రభుత్వం చెప్పిన మాట ప్రకారం నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రేషన్ కార్డులో నూతనంగా పేర్ల నమోదు కార్యక్రమం అనేక సంక్షమ కార్యక్రమాలు మహిళల కోసం ఈ ప్రభుత్వం చేస్తుందని అన్నారు ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు అందరినీ అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బట్టు రామచంద్రయ్య కూర వెంకటేష్ పిట్టల బాలరాజ్ రవీందర్ వార్డు నాయకులు బర్రె ప్రభాకర్ గోపే బాబు నరేందర్ తోట మహేందర్ బుచ్చల అనిల్ సంపత్ దండు నరేష్ భూషపాక రవికుమార్ బర్రె క్రాంతి బాబు గోపే రాజు పోచయ్య మాటూరి బిక్షపతి మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది ముగ్గుల పోటీలో మొత్తం 67 మంది పాల్గొనగా ప్రథమ బహుమతి వద్దిగళ్ల చిట్టి ప్రసాద్ ద్వితీయ బహుమతి గోలి స్వాతి తృతీయ బహుమతి జల్గం సౌమ్య అందజేయడం జరిగింది

# జాతీయ ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని అందుకున్న, మోతె రాజిరెడ్డి

జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి (జనవరి 12)

వేములవాడ



ఈరోజు కామారెడ్డి పట్టణంలోని లక్ష్మదేవి గార్డెన్ లో 2025 వ సంవత్సరంలో 3 సార్లు మొత్తంగా 31 వ సారి రక్తధానము చేయడమే కాకుండా రక్తం అవసరం ఉన్నదని తెలియజేయగానే సకాలంలో స్పదించి రక్తాన్ని ఏర్పాటు చేయడంలో కృషి చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా,కోనరావుపేట మండలం,కనగర్తి గ్రామానికి చెందిన మోతె రాజిరెడ్డి గారు జాతీయ ఉత్తమ రక్తదాత పురస్కారాన్ని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పుల శ్రీనివాస్ గుప్తా గారి చేతుల మీదుగా కామారెడ్డి రక్తదాతల సమూహం మరియు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో (ఐవిఎఫ్) స్వామి వివేకానంద జయంతి సందర్భంగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మోతె రాజిరెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి రక్తాన్ని అందేలా చూసి ప్రాణాలను కాపాడతానని,యువతలో అవేర్నెస్ తీసుకొచ్చేలా బ్లడ్ క్యాంప్లు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,గౌరవ అధ్యక్షులు డాక్టర్ వేద ప్రకాష్ లు, పరుశ వెంకటరమణ, గంప ప్రసాద్ తదితరులు పాల్గొని మోతె రాజిరెడ్డిని అభినందించారు.

# యువతకు స్ఫూర్తి స్వామివివేకానందుడు

జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.



నేడు భారతీయ యువతకు స్ఫూర్తిప్రదాత, నవభారత నిర్మాణానికి దిశానిర్దేశం చేసిన స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆమనగల్ పట్టణంలోని ఎబివిపి.ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా బీజేపీ నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి. మాట్లాడుతూ ఆయన కేవలం ఒక సన్యాసి మాత్రమే కాదు, భారతీయ ఆధ్యాత్మిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ధీశాలి.నీవు ఏది తలిస్తే అది అవుతావు" అని చాటిన వివేకానందుడి మాటలు నేటి యువతకు దిక్సూచి. కుల, మత వివక్షలు లేని, విద్యావంతులైన యువతతో కూడిన బలమైన భారతాన్ని ఆయన కలలుగన్నారు. స్వామి వివేకానంద ఒక వ్యక్తి కాదు, ఒక మహోన్నత శక్తి. భరతమాత కన్న గర్వించదగ్గ బిడ్డ. ఆయన కేవలం 39 ఏళ్ల వయసులోనే ప్రపంచానికి భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పారు. 1893లో చికాగోలో జరిగిన ప్రపంచ మత మహాసభలలో ఆయన చేసిన ప్రసంగం ఇప్పటికీ ప్రపంచం మర్చిపోలేదు ఆ మహనీయుని ఆశయాలను స్మరించుకుంటూ, సామాజిక మార్పులో మనవంతు పాత్ర పోషిద్దాం, అని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ సంఘ్ సేవకులు, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, ఆమనగల్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్స్, ఎబివిపి నాయకులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగే సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలి

●ఎల్కతుర్తిలో సీపీఐ 100 సంవత్సరాల గోడపోస్టర్ ఆవిష్కరణ

ఎల్కతుర్తి జనవరి 12 (జనసముద్రం)



భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఖమ్మంలో నిర్వహించనున్న శతాబ్ది ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో సోమవారం బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఊట్కూరి రాములు గోడపోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిన ఘన చరిత్ర సీపీఐ పార్టీకే ఉందన్నారు. కార్మిక, రైతు, విద్యార్థి, యువజన, మహిళా తదితర ప్రజా సంఘాలను నిర్మించి, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిరంకుశ నైజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన మహోత్తర తెలంగాణ సాయుధ పోరాటానికి సీపీఐ పార్టీ నాయకత్వం వహించిందని గుర్తుచేశారు. ఆ పోరాటంలో నాలుగున్నర వేల మంది అమరుల త్యాగాలతో మూడు వేల గ్రామాలు విముక్తి పొందాయని, దాదాపు 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర సీపీఐదని తెలిపారు. ఆ సాహసోపేత పోరాటాలే అనేక ఉద్యమాలకు పునాదిగా నిలిచాయని, అనేక నాయకులను దేశానికి అందించాయని అన్నారు.

ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు సాధించి పెట్టిన ఘనత కూడా భారత కమ్యూనిస్టు పార్టీదేనని చెప్పారు. నేడు పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలపై ప్రజల తరఫున పోరాడుతున్నది సీపీఐ పార్టీయేనని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు మర్రి శ్రీనివాస్, మండల కార్యవర్గ సభ్యులు తండ మొండయ్య, నిమ్మల మనోహర్, సుర మొగిలి, అశోక్‌రావు, మోహన్‌రెడ్డి, ఎంజాల పోశయ్య, ఎం. మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రి నిర్మాణ పనులను వేగవంతం చేయాలి,





మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ జనవరి 12, 2026: మంచిర్యాల

జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో నిర్మితమవుతున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స.హ చట్టం దరఖాస్తుపై స్పందించని పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ అధికారి సూపరింటెండెంట్ రవికుమార్ , ఎంపీడీవో కె.శ్రీనివాస్





జన సముద్రం న్యూస్ : జనవరి 12 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )

పెద్దపల్లి మండలంలోని రాఘవాపూర్ గ్రామపంచాయతీ కి సంబంధించిన కొత్త ఓటర్ల జాబితా వివరాలను కోరుతూ స.హ. చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ తేదీ 14 అక్టోబర్ 2025 రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయం పెద్దపల్లిలో ఆర్టిఐ సెక్షన్ 6 (1) దరఖాస్తు చేశారు. 30 రోజులు గడిచిన పౌర సమాచార అధికారి సూపరింటెండెంట్ రవికుమార్ కోరిన సమాచారం పంపించలేదు. ఆర్టిఐ సెక్షన్ 6(3) ప్రకారం బదిలీ కూడా చేయలేదు. అంతటితో బొబ్బిలి సత్యనారాయణ తేదీ 24 నవంబర్ 2025 మొదటి అప్పీలు చేశారు. ఈ అప్పీలు చేసి 30 రోజులు గడిచిన కూడా పెద్దపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం అప్పిలేట్ అధికారి ఎంపీడీవో కొప్పుల శ్రీనివాస్ ఎలాంటి విచారణ జరుపలేదు. ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ కొత్త ఓటర్ల జాబితాను స.హ. చట్టం దరఖాస్తు ద్వారా కోరితే పౌర సమాచార అధికారి అప్పిలేట్ అధికారి సమాచారం ఇవ్వలేదని ఆర్ టి ఐ దరఖాస్తులు అంటేనే పౌర సమాచార అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అసలు సమాచారం ఇప్పించడం లేదని అప్పిలేట్ అధికారికి దరఖాస్తు చేస్తే కూడా విచారణ జరపలేదని చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు సమాచార హక్కు చట్టం 2005 పై అలసత్వం వహిస్తున్నారని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఉండి వారి కుటుంబానికి మనో ధైర్యం చెప్పిఆర్థిక సాయం చేసిన



దిడ్డికాడి భగత్

జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా;



భువనగిరి పట్టణం లోని స్థానిక 7 ఏడవ వార్డు హనుమన్ వాడకు చెందిన బెజ్జబోయిన విజయ గారి భర్త ప్రథమ వర్ధంతి సందర్భంగా వారిని పరామర్శించి వారి కుటుంబాన్ని ఆర్థిక సహాయం చేసిన ఏడవ వార్డు మాజీ కౌన్సిలర్ మీ దిడ్డికాడి భగత్. ఆ కుటుంబానికి నిత్యవసర వస్తువులు కూడా ఇప్పించి ధైర్యంగా ఉండాలని సూచించిన మాజీ కౌన్సిలర్ దిడ్డికాడి భగత్ ఈ కార్యక్రమంలో ఏడో వార్డు టిఆర్ఎస్ అధ్యక్షుడు నరాల రమేష్ మరియు టిఆర్ఎస్ జిల్లా నాయకులు కొండ్రి రాము తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు ,

**●బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్**

**జనవరి 12, 2026:**





ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారుల సమన్వయంతో సత్వర చర్యలు తీసుకుంటామని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దండేపల్లి మండలం పెద్ద పేట గ్రామానికి చెందిన అగిడి పవన్ నిర్మించుకున్న ఇంటికి ఇంటి నెంబర్ కేటాయించాలని కోరుతూ దరఖాస్తు సమర్పించారు. జైపూర్ మండలం ముదిగుంట గ్రామపంచాయతీ కొత్తగూడెం లోని మొదటి వాడకు చెందిన కాలనీవాసులు తమ త్రాగునీటి అవసరాల కొరకు నూతన బోర్ వెల్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నెన్నెల మండలం కోనంపేట గ్రామానికి చెందిన పి. రవీందర్ తనకు గల భూమి రికార్డులలో తక్కువగా చూపుతుందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ వడుగుల శాంత తమ గ్రామంలో బంజరు దొడ్డి ఏర్పాటు కొరకు భూమిని కేటాయించాలని, గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తులు అందజేశారు. సి ఐ టి యు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ తన దరఖాస్తులు 2018- 19, 2019- 2020 సంవత్సరాలలో స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా నర్సరీలలో పెంచిన మొక్కలకు సంబంధించి డబ్బులు ఇప్పించాలని కోరారు. భీమారం మండల కేంద్రానికి చెందిన బర్ల చంద్రయ్య తాను గొర్రెల కాపరిని అని, వీధి కుక్కల దాడిలో 6 గొర్రెలు చనిపోగా, 2 గొర్రెల పరిస్థితి విషమంగా ఉందని తనకు నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కన్నెపల్లి మండలం చింతపూడి గ్రామ రైతులు తమ గ్రామంలో గల చిర్రకుంట చెరువును కొందరు అక్రమంగా ఆక్రమించుకున్నారని, వ్యవసాయ బోర్లు వేయడంతో చెరువు కింద ఆయకట్టుకు సాగునీరు అందే పరిస్థితి లేదని, ఈ విషయంపై విచారించి న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షత్రస్థాయిలో పరిశీలించి అధికారుల సమన్వయంతో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం స్వామి వివేకానంద 163వ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన జాతీయ యువజన దినోత్సవ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ మహమ్మద్ విలాయత్ అలీ, జిల్లా యువజన క్రీడా సేవల అధికారి హనుమంత రెడ్డి, జిల్లా విద్యాధికారి యాదయ్య, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ లతో కలిసి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మనిషి విజ్ఞానంతో పాటు విలువలతో ఎదగాలని బోధించిన మహనీయుడు అని, యువతలో ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సేవాభావాన్ని నాటారని అన్నారు. "లేవండి, మేల్కొనండి, లక్ష్యన్ని సాధించే వరకు ఆగకండి" అని చెప్పిన వివేకానంద సందేశం నేటి యువతకు మార్గదర్శకమని తెలిపారు. యువత తమ శక్తిని సమాజ హితానికి వినియోగించి, ఉత్తమమైన మనసు, దృఢ సంకల్పం, సేవా ధృక్పథంతో యువత దేశాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు





**●సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్**

**జన సముద్రం న్యూస్**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో

కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర పిసిసి జనరల్ సెక్రెటరీ పీ ప్రమోద్ కుమార్. గ్రంధాలయ చైర్మన్ అవేచి చిస్తి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, భువనగిరి టౌన్ అధ్యక్షులు కూర వెంకటేష్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, బెండ శ్రీకాంత్, వస్తువుల సాయి సంతోష్, కూర శీను, నర్సింగరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిట్టల బాలరాజు మాట్లాడుతూ ఆల్ ఇండియా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా ప్రియాంక గాంధీ నాయకత్వంలో రాబోయే రోజుల్లో దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి ఎంతో కృషి చేయాలని అటు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసుకుంటూ రాబోయే 2029 లో దేశంలో ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీ కావాలని ప్రతి ఒక్క కార్యకర్త కోరుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి ప్రజా పాలన ప్రజల కొరకు నిత్యం ప్రజల మధ్యలే ఉన్న నాయకుడు మన ప్రియతమ నాయకులు ముఖ్యమంత్రివర్యులు యనముల రేవంత్ రెడ్డి వారి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రాబోయే రోజుల్లో మున్సిపల్ ఎన్నికల్లో అన్ని జిల్లాల్లో చైర్మన్లు కౌన్సిలర్లు గెలుపు కొరకు మన చేసిన అభివృద్ధి పథకాలు సన్నబియం రేషన్ కార్డులు ఇందిరమ్మ హౌస్ లోన్ 5 లక్షలు, రైతులకు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200యూనిట్లు కరెంటు బిల్లు మాఫీ, మరెన్నో సంక్షమ పథకాలు ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో సంక్షమ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లి గెలుపు బాటలో మన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి డిసిసి అధ్యక్షులు ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య నాయకత్వంలో మున్సిపల్ మున్సిపల్ కౌన్సిలర్ గెలుపు కొరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి నాయకత్వంలో పనిచేస్తామని అన్నారు.

# ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం,

**●తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్**

**జనవరి 12, 2026:**





యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, మైనారిటీ సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్. సి., ఎస్. టి., బి. సి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పనితీరు పురోగతిపై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం విషయంలో జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో 3 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కాగా, సంబంధిత పాఠశాలలకు భూమిని కేటాయించడం జరిగిందని, టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గం దండేపల్లి మండలంలో పనులు మొదలు అయ్యాయని, మిగతా పాఠశాలల పనులు కూడా త్వరితగతిన మొదలుపెట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి ,





**●తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్**

**జనవరి 12, 2026:**

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన, పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు, ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన, పరిష్కారం పిమ్మట ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. తుది ఓటరు జాబితా ప్రకటన, ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా, తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి, ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు, జోనల్ అధికారులు, ఫ్లయింగ్, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు, సెక్టోరియల్ అధికారులు, నామినేషన్ స్వీకరణ కేంద్రాలు, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణం

**●రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జనవరి 12**





మహబూబాబాద్ జిల్లా

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల, మైనారిటీ సంక్షమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. ఎండి గణపతి లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. అధికారులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించి పోటీ ప్రపంచంలో నిలబడేలా తీర్చిదిద్దే ఉద్దేశంతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎస్సి.ఎస్టి.బిసి రెసిడెన్షియల్ పాఠశాలలలా కాకుండా అందరికీ ఒకే చోట ఉమ్మడి కుటుంబంలా సకల సౌకర్యాలతో పాఠశాలలను ప్రతిష్టాత్మకంగా నిర్మించడం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా 79 పాఠశాలలు మంజూరు కాగా 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి కాబడి 18 పాఠశాలల్లో పనులు మొదలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రతి వారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పురోగతిపై సమీక్ష నిర్వహించాలని, ప్రతి నెలలో కనీసం ఒకసారి పాఠశాలల నిర్మాణాన్ని ప్రత్యక్షంగా తనిఖీ చేయాలని తెలిపారు. పాఠశాలలు నిర్మాణంలో ఉన్న చోట పనితీరు పురోగతిపై డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, తద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడం సులభతరం అవుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణంపై ప్రత్యేక చొరవ తీసుకొని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి రాష్ట్రంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం విషయంలో జిల్లా కలెక్టర్లు అలసత్వం ప్రదర్శించకూడదని, పూర్తి స్థాయి నాణ్యత ప్రమాణాలతో పాఠశాలలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యతో పాటు క్రీడలు, సమాజంలో సవాళ్లను ఎదుర్కొనే విధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ తదితర అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, మాట్లాడుతూ జిల్లాలో 2 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలం అయ్యగారిపల్లి లో ఒక్కటి, మహబూబాబాద్ నియోజకవర్గం బొద్దుగొండ లో ఒక్కటి మంజూరు కాగా, సంబంధిత పాఠశాలలకు భూమిని కేటాయించడం జరిగిందని, టెండర్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని తెలిపారు, పనులు మొదలు అయ్యాయని, మిగతా పాఠశాలల పనులు కూడా త్వరితగతిన మొదలుపెట్టి వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ భారత్ -స్వచ్ఛ తాజ్ పూర్.........




**●గ్రామ ప్రజలు తడి చెత్త -పొడి చెత్త ను సూచించిన డబ్బాలలో వేయవలెను..**

**●గ్రామాన్ని పరిశుభ్రత తో కాపాడుకుందాం ....**

**●బి సర్పంచ్ రాక్యాల సంతోషి శ్రీనివాస్**

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

తాజ్పూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో

స్వచ్ఛ భారత్ లో భాగంగా స్వచ్ఛ తాజ్ పూర్ లక్ష్యంగా ఈ రోజు తాజ్ పూర్ గ్రామంలో సుమారు క్వింటాలు చెత్త మోయగల తడి చెత్త -పొడి చెత్త ట్రాలీ చెత్త డబ్బాలను (డస్ట్ బిన్ )గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ఈ రోజు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఈ చెత్త డబ్బాలను (డస్ట్ బిన్ )గ్రామంలో చెత్త సేకరణ వాహనం తిరగడానికి ఇబ్బంది గా ఉన్న గల్లీలలో, జనం ఎక్కువగా ఉండే చౌరస్తా లలో అధిక చెత్త జమయ్యే ప్రదేశాలలో ఉంచడానికి నిర్ణయించడమైనది.. కావున గ్రామ ప్రజలు తడి చెత్త -పొడి చెత్త ను సూచించిన డబ్బాలలో వేయవలెను.వాటిని వినియోగించు కోకుండా నిర్లక్ష్యం గా ఎక్కడ పడితే అక్కడ చెత్త చెదారం వేసినచో సీసీ కెమెరా ల ద్వారా పరిశీలించి వారికి గ్రామపంచాయతీ 500/-నుండి 1000/-వరకు జరిమానా వేయాలని నిర్ణయించడమైనది.. కావున గ్రామప్రజలు సహకరించి గ్రామాన్ని పరిశుభ్రత లో అగ్ర స్థానంలో ఉంచగలరని కోరుతున్నాము.. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, యువత, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు
- జిల్లా ఎన్నికల అధికారి
- జితేష్ వి పాటిల్

జనసముద్రం న్యూస్ జనవరి: 12
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి మున్సిపల్ శాఖ కార్యదర్శి శ్రీదేవి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు కలెక్టర్లు అదనపు కలెక్టర్లు మున్సిపల్ కమిషనర్లతో ఫోటో ఓటరు జాబితా ప్రకటన పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన మున్సిపల్ ఎన్నికల నిర్వహణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కొరకు ఏర్పాట్లు చేయాలని తెలిపారు ఈ నెల 12వ తేదీన ఫోటో ఓటరు తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని ఈ నెల 13న పోలింగ్ కేంద్రాల ముసాయిదా జాబితా ప్రకటన అనంతరం పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై అభ్యంతరాలు ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన పరిష్కారం పిమ్మట ఈ నెల 16న పోలింగ్ కేంద్రాల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని తెలిపారు ఎన్నికల నిర్వహణలో భాగంగా బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్ ప్రచురణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించడం వంటి పనులు పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యాచరణ జారీ లోగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు

జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు మున్సిపాలిటీలలో ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఎన్నికల నిర్వహణకు పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు తుది ఓటరు జాబితా ప్రకటన ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా తుది పోలింగ్ కేంద్రాల జాబితాను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు నోడల్ అధికారులు జోనల్ అధికారులు ఫ్లయింగ్ స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందాలు సెక్టోరియల్ అధికారులు నామినేషన్ స్వీకరణ కేంద్రాలు ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రాలు కౌంటింగ్ కేంద్రాలు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ యువజన దినోత్సవం 2026 స్వామి వివేకానంద జయంతినీ పురస్కరించుకొని పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.





సోమవారం భువనగిరి టౌన్ లోని వివేకానంద విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు , జిల్లా గ్రంథలయ చైర్మన్ ఆవేస్ చిస్తి హాజరయ్యారు.భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద భారత దేశంలో రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశారు, అతను చేసిన సేవలకు గుర్తింపుగా 1984 లో భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం"గా ప్రకటించింది. వివేకానందుడు చిన్నప్పటి నుంచే రోజూ ధ్యానం చేసేవాడని, బాలుడిగా ఉన్నపుడు నరేంద్రుడు చాలా ఉల్లాసంగా, చిలిపిగా ఉండేవాడు. యువకులు అందరూ స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ స్వామి వివేకానంద అటలలోనూ, చదువులో ముందుండేవాడని,పాఠాన్ని ఒకసారి చదివితే మొత్తం గుర్తుంచుకునేవాడు అతని జ్ఞాపకశక్తి అమోఘమైనదని యువతకు స్వామి వివేకానంద ఏన్నో ప్రబోధాలు చేసి ఆ ప్రబోధాలు యువతను అలవర్చుకోవాలన్నారు.జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ధనంజనేయులు మాట్లాడుతూ స్వామి వివేకానంద గొప్ప తత్వవేత్తలలో ఒకరైన స్వామి వివేకానంద జీవితం, బోధనలను గౌరవించడానికి భారత దేశం ఈ రోజు జాతీయ యువజన దినోత్సవాన్ని జరుపుకుంటుంది. అత్యున్నత లక్ష్యానికి జీవితాంతం ధారపోయమని సందేశాన్నిచ్చిన్న సంస్కరణవాది, దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన విశ్వమానవుడు వివేకానందుని మార్గం అందరికీ ఆదర్శం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పోతాక్ ప్రమోద్ కుమార్ టీపీసీసీ డెలిగేట్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ మాజీ, మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, పోతంశెట్టి వెంకటేశ్వర్లు సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు పట్టణ అధ్యక్షుడు కూర వెంకటేష్, బిస్కుంట సత్యనారాయణ సోమయ్య జడపాక నరసింహ పడిగెల ప్రదీప్, మజహర్ గ్యాస్ చిన్న పెంట ప్రవీణ్ తాడూరు నరసింహ ,మున్సిపల్ కమిషనర్ రామలింగం , జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ధనుంజనేయులు, ఎస్.సి కార్పొరేషన్ ఈ.డీ శ్యామ్ సుందర్ , జిల్లా యువజన సంఘం నాయకుడు కరుణ్ , జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, యువతీ యువకులు క్రీడా సంఘాల ప్రతినిధులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలకు చెప్పండి" నో" జీవనోత్సాహహ్వానానికి చెప్పండి "యెస్!": జిల్లా న్యాయ సేవధికార సంస్థ.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ జనవరి 12



మహబూబాబాద్ పట్టణ పరిధిలో స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని మాదక ద్రవ్యాలకు నో చెప్పి జీవన ఉత్సాహ ఆహ్వానాన్ని అందిపుచ్చుకోవాలని అని మహబూబాబాద్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ( డి ఎల్ ఎస్ ఏ ) వారు నలంద డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. నల్సా యొక్క డి ఎ డబ్ల్యు ఎన్ (డ్రగ్ అవేర్‌నెస్ అండ్ వెల్‌నెస్ నావిగేషన్ ఫర్ డ్రగ్ ఫ్రీ ఇండియా) కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాల ప్రమాదాలు, వాటి నివారణ మరియు ఆరోగ్యకరమైన జీవన మార్గాలపై చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ నాగేశ్వర్ రావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. యువ శక్తిని దేశ భవిష్యత్తుకు అంకితం చేయాలన్నారు. వివేకానందుడు ఒక్కసారిగా చెప్పినట్లు, ఉదయించాల్సినది యువత.. లేచి పోరాడాల్సినది యువతే!" అని కానీ, ఈ యువ శక్తిని మాదక ద్రవ్యాలు ఎలా నాశనం చేస్తున్నాయో మనం అర్థం చేసుకోవాలన్నారు. మాదకద్రవ్యాలు మొదట్లో క్యూరియాసిటీ, స్నేహితుల ప్రలోభనతో మొదలైయ్యే అలవాట్లు, తర్వాత మనిషి నియంత్రణ కోల్పోయేలా మెదడు కణాలను దెబ్బతీసి జీవితాన్ని విచ్ఛిన్నం చేస్తాయన్నారు. అనంతరం అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ మాట్లాడుతూ ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ కొనుగోలు/విక్రయం చేస్తే భారీ శిక్ష విధించబడుతుందని పది సంవత్సరాల నుండి జీవిత ఖైదీ పడే అవకాశాలు ఉన్నాయన్నారు. పోక్సో మరియు బాల్య వివాహ నిషేధ చట్టం, బాల కార్మికుల నిషేధ చట్టం మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించే ఉచిత న్యాయ సేవ గురించి తెలిపారు. ఇతర న్యాయపరమైన సలహాలు, సహాయం కొరకు నాల్సా టోల్ ఫ్రీ నెంబర్ 15100, ఫిర్యాదులు చేయవచ్చని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ రూపొందించినటువంటి లఘు చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వై కృష్ణ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కే ప్రసాద్, అధ్యాపకులు ఎస్ ప్రసాద్, కృష్ణ,కావ్య, రేణుక,హరిలాల్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపల్లి రంగవల్లుల పోటీలలు.

- సంక్రాంతి ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రధానం....
- రావి శైలజ సురేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు


జన సముద్రం న్యూస్:



భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి శైలజ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమానికి గ్రామంలో మహిళలు వేసిన ముగ్గులు అన్నిటిని పరిశీలించి ప్రకృతి ప్రతిబింబించే విధంగా చూడచక్కగా ముగ్గులు వేశారని అభినందించడం జరిగింది. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆరుకాలం శ్రమించి పండించిన పంటను ఇంటికి దాన్యం తీసుకొని వచ్చి సంక్రాంతి పండుగ రోజున ఇంటిముందట వేసిన ముగ్గులలో నవధాన్యాలు పండ్లు వేసి గొబ్బెమ్మలు పెట్టి పూజలు నిర్వహించడం మన ఆనవాయితీగా మన పెద్దలు మనకు అందించిన సంస్కృతులు సాంప్రదాయాలు పద్ధతులను భావితరాలకు తెలియజేయడం జరిగింది. ప్రతి ఒక్కరి బాధ్యత అని మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు మహిళలకు అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన మహిళలకు బహు అందజేయడం జరిగింది. గ్రామ మహిళలకు గ్రామ ప్రజలకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు.

# అంగన్వాడి కేంద్రాల పనితీరు మెరుగుపరచండి,

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జనవరి 12:



శిశు సంక్షేమ శాఖ ద్వారా మాత శిశువులకు సంబంధించిన పౌష్టికాహారం, చిన్నపిల్లలకు ఆటలతో కూడిన ప్రారంభ బాల్య విద్యను అందించే లక్ష్యంతో పనిచేస్తున్న అంగన్వాడి కేంద్రాల తీరు భీమారంలో బాగోలేదని భీమారం గ్రామానికి చెందిన రా మల్ల రాజ్ కుమార్ సోమవారం రోజున ప్రజావాణిలో దరఖాస్తు అందజేశారు, రామల్ల రాజ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో అర్హత కలిగిన అంగన్వాడి టీచర్లను సహాయకులను, నియమించి పిల్లలకు అవసరమైన మౌలిక వసతులతో ప్రీ స్కూల్ స్టడీ మెటీరియల్, పాట పరికరాలు అందించాలని, అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేయడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు, భీమారం గ్రామపంచాయతీ ప్రజలనుండి సేకరిస్తున్న చెత్తను భీమారం మండల కేంద్రంలోని కొత్తచెరువు సమీపంలోని వైకుంఠధామం స్థలంలో గ్రామపంచాయతీ సిబ్బంది నిల్వచేసి అక్కడే కాల్చి వేస్తున్నారని, ఇప్పటికే అక్కడ చాలా చెత్త నిలువ అయిందని, ఇంకా చెత్తను కాల్చడం ద్వారా వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేస్ట్ మేనేజ్మెంట్ విషయంలో అధికారులు తగు చర్యలు తీసుకొని పర్యావరణాన్ని కాపాడాలని, భీమారంలో నమోదవుతున్న ఏ క్యూ ఐ లెవెల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో తెలుపాలని అన్నారు

# వ్యవసాయ యాంత్రీకరణ రాయితీ యంత్రాల పంపిణీలో పాల్గొన్న: లిఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

ఆలేరు నియోజకవర్గం
జన సముద్రం న్యూస్;



ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డులో సోమవారం వ్యవసాయ యాంత్రీకరణ రాయితీ యంత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ,ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల అయిలయ్యగారితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా రాయితీపై అందజేస్తున్న యంత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడుతూ, రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తోందని అన్నారు. ఆధునిక యంత్రాల వినియోగంతో వ్యవసాయ ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.

ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తం పనిముట్ల లేదా సంఖ్య యూనిట్ల – 316

ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తం బడ్జెట్ – 1.27 లక్షలు కోట్లు

గ్రౌండెడ్ ఇంప్లిమెంట్ల సంఖ్య – 177

జిల్లా వినియోగించిన బడ్జెట్ – 0.58 లక్షలు

జిల్లాను కేటా యించిన సబ్సిడీ మొత్తం : 127 లక్షలు.

ఆలేరు నియోజక వర్గం – 55.84 లక్షలు.

భువనగిరి నియోజక వర్గం – 32.34 లక్షలు

నకిరేకల్ నియోజక వర్గం – 9.39 లక్షలు.

మునుగోడు నియోజక వర్గం – 12.11 లక్షలు.

తుంగతుర్తి నియోజక వర్గం – 12.27 లక్షలు

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఎన్నికల హామీలను అమలు చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్..!

- మల్కాజిగిరి నియోజకవర్గంలో గృహ జ్యోతి పథకం లక్ష కుటుంబాలకులబ్ధి
- లబ్ధిదారులకు గ్రీటింగ్స్ అందచేసిన మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంత రావు

మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జనవరి 12



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి పథకాల రూపంలో అమలు చేస్తున్నారని మల్కాజిగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మైనంపల్లి హనుమంత రావు పేర్కొన్నారు.మల్కాజిగిరి నియోజకవర్గంలో గృహ లక్ష్మ పథకం కింద లక్ష కుటుంబాలు లబ్ధిపొందుతున్నాయన్నారు.గౌతమ్ నగర్ 182 డివిజన్ లోని ఇంద్ర నెహ్రూ నగర్లో సోమవారం మైనంపల్లి హనుమంత రావు డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క నుంచి వచ్చిన గ్రీటింగ్స్ ను గృహ జ్యోతి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఆర్నెల్ల ఉండి నెలకు 200 యూనిట్లు లోపు విద్యుత్ ను వినియోగించిన పేద, మధ్య తరగతి ప్రజలకు జీరో బిల్లు కింద ఉచితంగానే విద్యుత్ సరఫరా చేస్తున్నట్లుగా ఈ సందర్భంగా మైనంపల్లి తెలిపారు.ఇదే తరహాలో ఇప్పటికే మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూడా రేవంత్ రెడ్డి సర్కార్ కల్పించిందన్నారు.కార్యక్రమంలో గౌతమ్ నగర్ 182 డివిజన్ అధ్యక్షులు వైనాల ప్రవీణ్ కుమార్ మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ మిరియాల రామచందర్ లక్ష్మణ్ కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది

# జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి తోట దేవి ప్రసన్న.

జన సముద్రం న్యూస్ జనవరి 12
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన శ్రీమతి తోట దేవీ ప్రసన్న గారికి సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు అప్పగించారు. పూర్వ జిల్లా అధ్యక్షులు శ్రీ పొదెం వీరయ్య. ఈ కార్యక్రమం గౌరవ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ & గృహ నిర్మాణ శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారి ఆధ్వర్యంలో, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా ముఖ్య నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య మాట్లాడుతూ, గత ఏడేళ్లుగా తనకు జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు అందించిన సహకారం ప్రశంసనీయమని అన్నారు. అదే విధంగా భవిష్యత్తులోనూ జిల్లా పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన దేవీ ప్రసన్న గారికి కూడా జిల్లా కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో సహకరించి, పార్టీ అభివృద్ధికి అందరూ సానుకూలంగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలిపారు.

# పేద విద్యార్థికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రూ.10000/- ఆర్థిక సహాయం



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 12**

లక్కిరెడ్డిపల్లి మండలం పెద్దపల్లి గ్రామానికి చెందిన దండు.ఆంజనేయులు కుమార్తె దండు.సున్ని కడప అర్చన నర్సింగ్ కాలేజీలో నర్సింగ్ చదువుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సమయంలో మానవతా సభ్యుడు ఓబులేసు ని సంప్రదించగా చివరి నెలవారీ సమావేశంలో యూనిట్ సభ్యుల దృష్టికి చేర్చి చర్చించి ఆత్మీయ సహకారంలో భాగంగా ఆర్థికంగా సహాయం చేయాలని నిర్ణయించినారు.

ఆత్మీయ సహకారం లో భాగంగా ఈరోజు నలంద హై స్కూల్ నందు ఆ విద్యార్థికి అధ్యక్షుడు టీ ఉమాపతిరెడ్డి, సెక్రటరీ వీర.నాగిరెడ్డి చేతుల మీదుగా రూ.10,000/- లను దండు.సన్నీ కి అందజేసినారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు టి.ఉమాపతి రెడ్డి, సెక్రటరీ వీర నాగిరెడ్డి, కన్వీనర్ ఆరె.శివయ్య, ఉపాధ్యక్షుడు ఫకీరయ్య, జాయింట్ సెక్రెటరీ ఓబులేసు, ఈసీ అవేర్నెస్ బోనాల ధనుంజయ, ఈసీ ఎమర్జెన్సీ, పసుపులేటి ఆంజనేయులు పాల్గొన్నారు.

# జనసముద్రం న్యూస్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన పట్టణ సీఐ వెంకటరమణ





**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 12.**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల మండల పరిధిలోని మాచర్ల టౌన్ సిఐ వెంకటరమణ చేతుల మీదుగా సోమవారం నాడు ఘనంగా జన సముద్రం న్యూస్ క్యాలెండర్ ను పట్టణ సిఐ కార్యాలయం నందు ఆవిష్కరించారు. పత్రికా రంగం నందు జన సముద్రం న్యూస్ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని , పత్రికా రంగం ద్వారా ప్రజలకు, అధికారులకు మరింత చేరువవ్వాలని పట్టణ సిఐ వెంకటరమణ ఆకాoక్షిచారు. అనంతరం మాచర్ల పట్టణ ఎస్ఐ రమేష్ కి జన సముద్రం న్యూస్ క్యాలెండర్ ను అందజేశారు.

# వై.యస్.ఆర్ పార్టీ విస్తృత సమావేశం -నిమ్మనపల్లి





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 12:-**

నిమ్మనపల్లి మండలం వై.యస్.ఆర్ పార్టీ విస్తృత సమావేశం నిమ్మనపల్లి మండల అధ్యక్షుడు కొమ్మేపల్లి శ్రీనివాసులు రెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మదనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త నిసార్ అహ్మద్ , పుంగనూరు మదనపల్లి నియోజకవర్గం పార్లమెంట్ పరిశీలకురాలు అనీషా రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కమిటీల నిర్మాణంపై రాష్ట్ర సంస్థాగత కార్యదర్శి(యాక్టివిటీ ) వజ్ర భాస్కర్ రెడ్డి , రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహారెడ్డి జడ్పిటిసి ఉదయ్ , జింక వెంకట చలపతి, వలసపల్లి నాగరాజు రెడ్డి, వి ఎస్ రెడ్డి, బీరంగి రేవతి పాల్గొన్నారు.

గ్రామ, వార్డు స్థాయి కమిటీల నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా జిల్లాస్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి, వార్డుస్థాయి కమిటీలలో నిర్మాణ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులతో సమావేశం నిర్వహించారు పలు అంశాల పై చర్చించి, పార్టీ మరింతగా బలోపేతం కోసం సలహాలు సూచించి, దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిమ్మనపల్లె సింగల్ విండో మాజీ అధ్యక్షుడు రెడ్డి శేఖర్ రెడ్డి , రమణారెడ్డి , ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ జయప్రకాశ్ రెడ్డి , శ్రీనివాసులు, ఆర్ శ్రీనివాసులు, నవీన్ గారు, రాజన్న, ఎర్రయ్య రెడ్డి భాస్కర, ఖాదర్ బాషా, దావూద్, యోగానంద రెడ్డి ,హేమంత్ అగ్రహారం సర్పంచ్ ఉషా రాణి, కొండయ్య పల్లి సర్పంచ్ శశి రెడ్డి, హెూటల్ రఫీ, తవళం పంచాయతీ తుపాకుల ఆది గంగాధర్, శంకర,రవి, చందు కొర్లకుంట దామోదర, రవితేజ మరియు నిమ్మనపల్లి మండలం లో వివిధ హెూదాల్లో ఉన్న నాయకులు ప్రజాప్రతినిధులు సర్పంచులు మాజీ సర్పంచులు జడ్పిటిసిలు ఎంపీటీసీలు అనుబంధ విభాగాల నాయకులు కమిటీ మండల సభ్యులు కార్యకర్తలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# బాల్య వివాహరహిత గ్రామంగా తీర్చిదిద్దాలి




**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 12:-**

తంబళ్లపల్లి మండలం పరిధిలో కురబలకోట గ్రామంలో నందు బాల్య వివాహరహిత గ్రామంగా తీర్చిదిద్దాలి అనే అంశం పైన కిషోర్ బాలికలకు ర్యాలీ నిర్వహించి పిల్లలకి టోల్ ఫ్రీ నెంబర్స్ 180 1098112 తెలియజేయడమైనది సిడిపిఓ సుజాత మేడం ఆధ్వర్యంలో కిషోర్ బాలికలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి కిషోర్ బాలికలు తీసుకోవలసిన ఆహారము భద్రత మరియు ఫోక్ షో కేసుల గురించి గుడ్డు టచ్ బ్యాట్ టచ్ గురించి తెలియజేశారు 18 సంవత్సరాలు లోపు వివాహం చేసుకుంటే జరిగే అనర్థాల గురించి తెలియజేశారు ఆడపిల్ల చదువు దేశానికి అభివృద్ధి ఇంటికి వెలుగు అని వారికి తెలియజేయడమేంది.

# ప్రభుత్వ కార్యాలయాల్లో నేతల చిత్రపటాలు తప్పనిసరి లేనిపక్షంలో అధికారులే బాధ్యత వహించాలి: బొబ్బిలి రాయుడు





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 12:**

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి రాయుడు స్పష్టం చేశారు.

ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేదని, సంబంధిత కార్యాలయాల్లో ఈ చిత్రపటాలు లేకపోతే ఆ శాఖాధికారులేపూర్తిబాధ్యతవహించాల్సిఉంటుందన్నారు. ప్రజాపాలనకు దిశానిర్దేశం చేసే నాయకుల గౌరవాన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రతిబింబించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని, ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగితే వాటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామని బొబ్బిలి రాయుడు తెలిపారు.

ప్రజలకు సేవలందించే ప్రభుత్వ కార్యాలయాలు క్రమశిక్షణతో పాటు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

# ప్రకృతి వ్యవసాయ మండల సమన్వయ సమావేశము





**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జనవరి 12**

లక్కిరెడ్డిపల్లి డివిజన్ లోని లక్కిరెడ్డిపల్లె మండల సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని ఇద్దరి ఆదర్శ రైతులకు శాలువా కప్పి సన్మానం చేసి మండల మాస్టర్ ట్రైనర్ వెంకటరమణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వం యొక్క సహకారంతో ప్రకృతి వ్యవసాయం పూర్తిస్థాయిలో ముందుకెళ్లడానికి మండల సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ముఖ్యంగా ప్రకృతి వ్యవసాయం అనేది నేల ఆరోగ్యాన్ని మానవుని ఆరోగ్యాన్ని కాపాడడంలో ముందు వరుసలో ఉంటుంది కాబట్టి ప్రతి ఒక్కరు కూడా ప్రకృతి వ్యవసాయం చేసే దిశగా వెళ్లాలి అని మరిమరి కోరడం జరిగింది

మండలం లోని ఎన్ ఎం యన్ ఎఫ్ గ్రామంలోని కస్తూరి రాజు పల్లె వివో లో కోనంపేట వివో కేపీ2026 ప్రకృతి వ్యవసాయ నినాదాలు చేసి, ప్లే కార్డులు చేతపట్టి ర్యాలీ చేయడం జరిగింది.

ఈ వివో ల్లో కే పి ఏ పై సమావేశం ఏర్పాటు చేసి ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల, పిఎండిఎస్ ఆర్డీఎస్ 365 రోజుల పెరటి తోటలు వేయుట వల్ల, పంటలకు ద్రవ, ఘన జీవామృతం వేయుట వల్ల, పంటలో చీడ పీడల కు కషాయాలు పిచికారీ చేయుట వల్ల కలిగే ప్రయోజనాలు వివరించడం జరిగింది. రసాయనిక ఎరువులు వాడటం వల్ల కలిగే నష్టం ను వివరించడం జరిగింది.

ఈ రెండు ఎన్ ఎం ఎఫ్ వివో ల్లో ద్రవ జీవామృతం ను డెమో చేసి దాని వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడం జరిగింది. .

ఈ రెండు ఎన్ఎంఎంఓ, వివో ల్లో ఇద్దరు ఆదర్శ రైతులనుగుర్తించివారిని శాలువ కప్పి సన్మానించడం జరిగింది కార్యక్రమంలో ఏడిఏ జయరాణి ఏవో రాజకుమారి,ఏపీఎం నిరంజన్, మోడల్ మేకర్ సరస్వతి,యూనిట్ఇన్చార్జెస్ గంగిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నాగమణి లక్ష్మీదేవి , వివోఏ లు మహిళలు, రైతులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అంగన్ వాడి సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా మరియు పారదర్శకంగా అందడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి -జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్







**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 12:**

ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా మరియు పారదర్శకంగా అందడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి మరియు సంక్షేమమే లక్ష్యంగా చేపడుతున్న వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు సోమవారం సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సచివాలయంలోని 5వ బ్లాక్‌లో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ముఖ్యమంత్రి గారి అధ్యక్షతన ఈ సమావేశం జరగగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. విజయానంద్ గారితో కలిసి మంత్రులు, వివిధ శాఖల సెక్రటరీలు, అన్ని జిల్లాల కలెక్టర్లు మరియు ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి మదనపల్లె కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా సంయుక్త ఆదర్శ రాజేంద్రన్ జిల్లా ఎస్పీ ధీరజ్ పాల్గొన్నారు.

ఈ సమీక్ష సమావేశం లో భాగంగా రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధి, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు (ఖూ×లు), రియల్ టైమ్ గవర్నెన్స్ సిస్టమ్ (ౖ+ూ) పనితీరు, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ పురోగతి తదితర కీలక అంశాలపై సెక్రటరీలు మరియు జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సమీక్ష నిర్వహించారు.

రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా, పారదర్శకంగా అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, నిర్ణీత లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం ఉండరాదని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో అమలవుతున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ఫలితాల ఆధారిత పరిపాలనను మరింత బలోపేతం చేయాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధిలో జిల్లా కలెక్టర్లు కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రతి కార్యక్రమం సకాలంలో పూర్తి కావాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా పారదర్శకంగా అందించడం లక్ష్యంగా అధికారులు అందరూ పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో మదనపల్లి సబ్ కలెక్టర్ జిల్లా కళ్యాణి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా 8 ఎలక్ట్రికల్ ఈ-ఆటోలు పంపిణీ చేసిన జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్







**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 12 :**

గ్రామాలను పరిశుభ్రంగా చేసి ఉంచడం, ఇంటింటి చెత్త సేకరణను సమర్థవంతంగా అమలు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వర్ణ ఆంధ్ర --స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా మంజూరైన ఎనిమిది ఎలక్ట్రికల్ ఆటోలను పాత అన్నమయ్య జిల్లా ప్రతిపాదన లో భాగంగా చిన్నమండెం మండలం పడమటి కోన పంచాయితీ, ఓబుల్ వారి పల్లి మండలం ఓబులవారిపల్లి పంచాయతీకి, వీరబల్లి మండలం ఓడివీడు పంచాయతీకి, కలికిరి మండలం పాతేగడ పంచాయతీ , అద్దావారిపల్లి పంచాయతీకి, మదనపల్లి మండలం కొత్త ఇండ్లు పంచాయతీ, తంబళ్లపల్లి మండలం పారతోపు పంచాయతీ, సంబేపల్లి మండలం సంబేపల్లి గ్రామ పంచాయతీ, ఈ--ఆటోలను గ్రామ పంచాయతీలకు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి, మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి సంయుక్తంగా

పంచాయతీలకు పంపిణీ చేశారు. మొత్తం 8 ఎలక్ట్రికల్ ఈ--ఆటోలను అందజేశారు.ఒక్కో ఈ-ఆటో విలువ రూ. 3,75,000/- కాగా, వీటిని గ్రామీణ ప్రాంతాల్లో డోర్ టు డోర్ చెత్త సేకరణ, చెత్త తరలింపు మరియు శాస్త్రీయ వ్యర్థాల నిర్వహణ కోసం వినియోగించనున్నట్లు తెలిపారు.

గ్రామీణ పారిశుధ్య వ్యవస్థ బలోపేతం కావాలంటే రోజువారీ చెత్త సేకరణ తప్పనిసరి అని, ఈ--ఆటోల వినియోగం ద్వారా గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులు గణనీయంగా మెరుగుపడతాయని అన్నారు.

పరిశుభ్రమైనగ్రామాలుఆరోగ్యవంతమైన సమాజానికి పునాదిగా నిలుస్తాయని, ప్రజలు చెత్తను వేరు చేసి అందజేయడంద్వారాఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని,ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగుపడి, స్వచ్ఛ గ్రామాలు --ఆరోగ్యకర గ్రామాలు లక్ష్యం సాకారం అవుతుందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ, పంచాయతీ ప్రతినిధులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కోడి పందేలు నిర్మూలనపై పోస్టర్ ఆవిష్కరణ





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 12:**

జిల్లాలో కోడి పందేలను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో జిల్లా యంత్రాంగం విస్తృత అవగాహన కార్యక్రమాలను చేపడుతోంది. ఈ క్రమంలో కోడి పందేలు నిషేధం, శిక్షార్హ నేరం అనే అంశంపై రూపొందించిన అవగాహన పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి , మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి తదితరులతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీ ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ...కోడి పందేలు నిర్వహించడం చట్ట విరుద్ధమని, ప్రజలు ఈ అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. కోడి పందేలు వల్ల ఆర్థిక నష్టం, సామాజిక సమస్యలు తలెత్తడమే కాకుండా శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లుతుందని తెలిపారు.ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ, కోడి పందేలు వంటి అక్రమాలకు సహకరించకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కానుబిల్లి మాట్లాడుతూ..కోడి పందేలు నిర్వహించినా, ప్రోత్సహించినా, బెట్టింగ్ కార్యకలాపాలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండి, అక్రమ కోడి పందేలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ కే. గుణశేఖర్ పిల్లె సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డే ఓబన్న జయంతి వేడుకలకు హాజరైన చల్లా. పెద్ది రాజు.



జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జనవరి 12
మాచర్ల నియోజకవర్గం లో స్వాతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలు ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి అడిగోప్పల గ్రామానికి చెందిన వడ్డెర సంఘ టీడీపీ నాయకులు
చల్లా. పెద్దిరాజు, చల్లా. వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## హార్సిలి హిల్స్ లో సెల్ఫీ తీసుకుంటూ లోయలో పడ్డ యువకుడు



జనసముద్రం న్యూస్, జనవరి 12:-
అన్నమయ్య జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రం హార్సిలీ హిల్స్ లో సోమవారం ఉదయం సెల్ఫీ తీసుకుంటూ యువకుడు లోయలోపడ్డ సంఘటన కలకలంరేపింది. అందిన సమాచారం మేరకు.. తిరుపతికి చెందిన ఓ యువకుడు బికొత్తకోట మండలంలోని, హార్సిలిహిల్స్ కు వచ్చాడు. పర్యాటక అందాలనుతిలకిస్తూ, నిలబడి సెల్ఫీ తీసుకుంటుండగా ప్రమాద వశాత్తు కాలు జారి లోయలోపడ్డాడు. బాధితున్ని అక్కడ ఉన్న పోలీసులు వెంటనే బయటికి తీశారు. తీవ్ర గాయాలతో బయడ్డాడు.

## అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ బదిలీ




జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 12:-
అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్‌గా పనిచేస్తున్న ఆదర్శ రాజేంద్రను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయనను చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.
అన్నమయ్య జిల్లా నూతన జాయింట్ కలెక్టర్‌గా 2021 బ్యాచ్ ఐఏఎస్ అధికారి శివ నారాయణ శర్మను ప్రభుత్వం నియమించింది. నూతన జాయింట్ కలెక్టర్‌గా ఆయన త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

## ప్రైమ్ 9 న్యూస్ క్యాలెండర్లను ఆవిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి జనసముద్రం న్యూస్ జనవరి 12
ముందుగా ప్రైమ్ 9 న్యూస్ యజమానికి, సిబ్బందికి ,అలగే రాష్ట్ర ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కొత్త సంవత్సరం లో అందరికి శుభం కలగాలన్నారు.నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తూ నిజం ఇదే మా ఇజం అంటూ ముందుకు దూసుకుపోతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తున్న ప్రైమ్ 9 న్యూస్ 2026 నూతన క్యాలెండర్ ను అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు.ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజల ప్రక్షాన నిలబడుతూ తెలుగు ప్రజల ఆదరాభిమానాలు అందుకుంటున్న ప్రైమ్ 9 న్యూస్ ఛానల్ ప్రేక్షకులకు మరొక్కసారి సంక్రాంతి శు భాకాంక్షలు తెలియజేశారు....

## మన గ్రోమోర్ సెంటర్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని




(మైలవరం) జనవరి 12: జనసముద్రం ప్రతినిధి:
ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండల పరిధిలోని వెల్లటూరు గ్రామం నందు మన గ్రోమోర్ సెంటర్, మైలవరం వారి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ పురస్కారించుకుని మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు,
ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని పాల్గొని, ముగ్గులను తిలకించి, బహుమతులను అందజేశారు, తానే స్వయంగా రంగవల్లులు తీర్చిదిద్దారు, అనంతరం నిర్వాహకులు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో పగడాల రామకృష్ణ, గ్రోమోర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసన్న కార్యక్రమం లో పాల్గొన్న వెల్వడం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యరమల రాం భూపాల్ రెడ్డి



మైలవరం జనవరి 12: జనసముద్రం న్యూస్ ప్రతినిధి:
వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మైలవరం మండలం సెక్రెటరీ పాలగిరి బాలకృష్ణ మేనల్లుడు వీర్లుపాడు మండలం, అల్లూరు గ్రామానికి చెందిన. యాత్విక్ రెడ్డి అన్న ప్రసన కార్యక్రమం పాల్గొని చిన్నారిని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎశ్రీఖ మొండితోక జగన్ మోహన్ రావు గారితో కలిసి అక్షింతలు వేసిన వెల్వడం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యరమల రాంభూపాల్ రెడ్డి . వీరితోపాటు వెల్వడం సర్పంచ్ ధర్మ రాజు వైస్ ఎంపీపీ రత్నబాబు , ఎంపీటీసీ ఉదయ్ భాస్కర్ రెడ్డి నాయకులు శీలం కృష్ణ రెడ్డి ,దుంపా కృష్ణ రెడ్డి ,రామకృష్ణ రెడ్డి వెంకట చారి , అక్షింతలు వేసి చిన్నారి ఆశీర్వదించారు,
అనంతరం యరమల రాంభూపాల్ రెడ్డి . వైస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ mla మొండితోక జగన్ మోహన్ రావు . కలిసి వివిధ విషయాల గురించి మాట్లాడటం జరిగినది,

## పాస్టర్స్ నూతన కమిటీ ఏర్పాటు



దొనకొండ జనవరి 12 జన సముద్రం : మండలంలో నీ పాస్టర్ లందరూ కలిసి నూతన కమిటీ దొనకొండ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ వారిచే ఏకగ్రీవంగా దొనకొండ మండల అధ్యక్షుడిగా నూనె యెహను ని ఎన్నిక చేయబడింది..
వీరికి కమిటీ వారు సహకారంతో సేవకుల సహకారంతో అధ్యక్షులుగా నియమించబడటం జరిగినది మరియు వైస్ ప్రెసిడెంట్ మురికిపుడి నాసరయ్య సెక్రటరీ గుడిమెట్ల ఏషియా జాయింట్ సెక్రెటరీ గుంటూరు ఆశీర్వాదం, ట్రెజరర్ పైడిపోగు గురవయ్య మరియు ఎగ్జిక్యూటివ్ సభ్యులు గా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నూనె యోహాను పాస్టర్ మాట్లాడుతూ ముందుగా విద్యార్థులు యువతి యువకులు మండల సంఘస్తులు కోసం ప్రార్థించారు ఏసుక్రీస్తు పట్ల విశ్వాసాన్ని పెంచుకోవాలని ఫెలోషిప్ విశ్వాసులను కోరారు దొనకొండ మండలం పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ అధ్యక్షుడు గా తనను ఎన్నిక చేసినందుకు మండలం పాస్టర్స్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు: మదనపల్లి డీఎస్పీ మహేంద్ర

జనసముద్రం న్యూస్, మదనపల్లి, జనవరి 12:
ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఏమాత్రం ఉపేక్షించకుండా, నిర్దేశిత గడువులోగా పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం అందించాలని మదనపల్లి డీఎస్పీ యస్. మహేంద్ర పోలీస్ అధికారులను ఆదేశించారు.
అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు సోమవారం మదనపల్లిలోని డీఎస్పీ కార్యాలయంలో 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి



వచ్చినఫిర్యాదుదారులతోడీఎస్పీ నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను సావధానంగా విని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సంబంధిత




పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్ట పరిధిలో తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు.

## పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్

- ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ 1.17 కోట్ల చెక్కులు పంపిణీ
- కార్యకర్తలకు, ప్రజలకు అండగా.. నిలుస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనసముద్రం న్యూస్ జనవరి 12:
ముఖ్యమంత్రిసహాయనిధినిరుపేదలకువరంలాంటిదని , రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.
సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటిపట్టణంలోనితమ క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 150 మందికి రూ 1.17 కోట్ల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....



పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోందన్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుందని రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబునాయుడు ఒక్కడేనన్నారు.
ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నేడు రాష్ట్రంలో ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టిన ఘనత గౌరవ



ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.
కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం అప్పుల వలలో చిక్కుకోకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందన్నారు. అతి తక్కువ సమయంలోనే బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుచేయించడంతోబాధితులు మంత్రివర్యులకు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మా భూములు అక్రమార్కుల నుండి కాపాడండి

లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ జనవరి 12
మా భూములు కొంతమంది అక్రమార్కులు మాకు తెలియకుండా ఆన్లైన్ చేసుకున్నారని, మా భూములు అక్రమార్కుల నుండి రక్షించాలని బాధితులు కొండూరు వెంకటరామరాజు, కొండూరు రఘునాథరాజు, కొండూరు సుబ్బరాజు, వెంకట్రామ రాజు, నాగరాజు, యన్నపడ్డ వెంకటసుబ్బన్న, ఉమాపతి రెడ్డి, మహబూబ్ భాష, ఖాసిం భాషా, షేక్ జబ్బార్, సాహెబ్, షేక్ దర్బార్ భాష, షేక్ తాజ్ భాషా, సోమవారం తాసిల్దార్ క్రాంతి కుమార్ కు, ఎస్.ఐ. శోభ కు వినతిపత్రం సమర్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్కిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని గద్దగుండ్ల రాచపల్లి పొలంలో సర్వే నెంబర్ 625 లో 7-18 ఎకరాలు, సర్వేనెంబర్ 626లో 6-24 ఎకరాలు, సర్వే నెంబర్ 614లో 19- 68 ఎకరాలలో గద్దగుండ్ల రాచపల్లకి చెందిన కొంతమంది వ్యక్తులు మా భూములు అక్రమంగా ఆన్లైన్ చేసుకున్నారని, అలాగే తహసిల్దార్ కార్యాలయంలో తండ్రి కంటే కుమారునికి ముందుగానే 317 బోగస్ ఖాతా సృష్టించారని తహసీల్దార్ క్రాంతి కుమార్ కు వివరించారు. వారి నుంచి మా భూములు రక్షించాలని వారు కోరారు. పూర్వకాలంలో స్థిరాస్తులు వారసత్వ భూములను విక్రయించినప్పుడు కొన్నామని అంతేగాకుండా వారసత్వ భూములు మరి కొంతమందికి ఇచ్చారని ఈ భూములు తమయే అంటూ అక్రమంగా వీలు



నామా అనే దొంగ అగ్రిమెంట్ సృష్టించి బోగస్ రిజిస్ట్రేషన్ చేయించుకొని ఆన్లైన్లో చేసుకున్నారన్నారు. పూర్తిస్థాయిలో రికార్డులను తనకీ చేసి, గ్రామస్థులను పూర్తి స్థాయిలో విచారించి సర్వే చేసి మాకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.
పూర్తి స్థాయిలో రికార్డులను తనకీ చేసి అర్జీలో కనబరిచిన సర్వే నంబర్లకు ఎండాస్ చేసి ఇస్తామని బాధితులకు హామీ ఇచ్చారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు: పట్టణ సీఐ వెంకటరమణ

జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి,జనవరి 12
పట్టణ శివారు ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల నివారణకు పట్టణ సీఐ తురక వెంకటరమణ (గబ్బర్ సింగ్) ప్రత్యేక చర్యలను చేపట్టారు. శివారు ప్రాంతాలైన ఆర్టీసీ గ్యారేజ్, గుంటూరు రోడ్డు దగ్గర తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో సీఐ వెంకటరమణ సోమవారం స్థానిక ఆర్టీసీ గ్యారేజ్ దగ్గర ప్రమాద నివారణకు, వాహనాల వేగాన్ని తగ్గించేందుకు రోడ్డు మార్గంలో రేడియం స్టిక్కరింగ్ ఉండే డ్రమ్ములను ఏర్పాటు చేయించారు.
ఈ సందర్భంగా సీఐ వెంకటరమణ మాట్లాడుతూ ఆర్టీసీ గ్యారేజ్ వద్ద గుంటూరు రోడ్డు నందు శివారు ప్రాంతాలలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా ప్రమాద నివారణకు వాహనాల వేగాన్ని తగ్గించేందుకు రహదారిపై రేడియం స్టిక్కరింగ్ వేసిన డ్రమ్ములను ఏర్పాటు చేశామన్నారు.



అలానే సంక్రాంతి సందర్భంగా ఊర్లకు వెళ్లేవారు తమ ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను తమవెట తీసుకెళ్లడంకానీ,బ్యాంకు లాకర్లో భద్రపరుచుకోవటం కానీ చేయాలని సూచించారు.
మీరు ఊరికి వెళ్లేటప్పుడు పోలీస్ స్టేషన్లో తెలియజేస్తే మీ ఇంటి పరిసరాలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.



ఇంటి పరిసరాలలో కొత్త వ్యక్తులు సంచరిస్తూ అనుమానాస్పదంగా వ్యవహరిస్తే తక్షణమే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలన్నారు.
ప్రమాదని వారణకు చర్యలు చేపట్టిన సీఐ వెంకటరమణ నువాహనదారులు ప్రజలు అభినందిస్తున్నారు.

## కోనరాజుపల్లి హరిజనవాడలో నిరుపేదలకు సంక్రాంతి కానుక అందించిన మాజీ ఎమ్మెల్సీ బత్యాల

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జనవరి 12:
సంక్రాంతి కానుకగా ఆడవారికి చీర-జాకెట్, మగవారికి పంచ-షర్టు పంపిణీ చేసిన బత్యాల వర్గీయులు రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం కోనరాజుపల్లి హరిజనవాడలో దేవుళ్ళ విగ్రహాలు వెలిసిన నేపథ్యంలో 8వ తేది గురువారం మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చంగల్ రాయుడు ఇక్కడికి విచ్చేసిన సందర్భంగా గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం సోమవారం ఆయన వర్గీయులు ద్వారా సంక్రాంతి కానుకగా ఆడవారికి చీర-జాకెట్, మగవారికి పంచ-షర్టు పంపిణీ చేయడం జరిగింది.
ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎంతోమంది రాజకీయ నాయకులు గ్రామానికి వచ్చినప్పుడు మాటలు చెప్పి వెళ్తారే గాని అవి నెరవేర్చరని మేము ఈయన కూడా ఇంతేలే అనుకున్నాము., కానీ ఇచ్చిన మాటకు కట్టుబడి మమ్మల్ని గుర్తుపెట్టుకుని తన వర్గీయుల ద్వారా



సంక్రాంతి కానుకను అందజేయడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మా గ్రామం తరపున బత్యాల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.
ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మండల సీనియర్ నాయకులు ఉన్నం కిరణ్ స్వామి, రాజంపేట పార్లమెంట్‌మాజీఉపాధ్యక్షులు పుత్తా రామచంద్రయ్య, యనమల భగవాన్ సహాయ రెడ్డి, మైనార్టీ సెల్ మాజీ



మండల అధ్యక్షుడు చాన్ బాషా బీసీ సెల్ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి.నాగేంద్ర, రాజంపేట అసెంబ్లీ తెలుగుయువత మాజీ ఉపాధ్యక్షుడు అనమలగుండం విజయ్ కుమార్, మాజీ అధికార ప్రతినిధి కడితం రామ్మోహన్ నాయుడు, కోనరాజుపల్లి మాజీ సర్పంచ్ కరిమళ్ల బాషా, మండల ఎస్సీ సెల్ ముక్కర ఓబయ్య, రవి, కుందేళ్ళ నాగయ్య, మల్లెం తిరుపాల్, ఉన్నం సురేష్, మిట్టా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# తంబి 81 వ వర్ధంతి మహోత్సవాలు పెద్దవుటపల్లి నవదిన ప్రార్ధనలు - తొమ్మిదవ రోజు







**పెద్దఅవుట పల్లి, జనవరి 12 జనసముద్రం ప్రతినిధి సురేష్**
జనవరి 4 వ తేదీన మొదలైన నవదిన ప్రార్ధనలు ఆఖరి రోజుకు చేరుకున్నాయి. తొమ్మిదవ రోజున రెవ ఫాదర్ బుడ్డాయపల్లి సతీష్, విచారణ గురువులు (కమలాపురం, కడప మేత్రాసనం) దివ్యబలిపూజ సమర్పించారు."
క్రీస్తుని అనుసరించడం లో తంబి సుమాతృక "అనే అంశం గురించి మాట్లాడారు. మనలను పాపాల నుండి రక్షించడానికి, మనలను మోక్ష మార్గంలో నదీపించడానికి దేవుని కుమారుడు క్రీస్తుగా ఈ లోకం లో మానవ రూపం లో జన్మ పాపం లేకుండా జన్మించారు. దేవుని కుమారుడైనప్పటికీ ఎన్నో అవమానాలు, కష్టాలు, బాధలు, నిందలు అనుభవించారు.
అయినప్పటికీ జనులకు దేవుని వాక్యం బోధిస్తూ, అనునిత్యం ప్రార్థిస్తూ, అవసరతలలో ఉన్నవారిని ఆదుకొంటూ, అద్భుత కార్యాలు చేస్తూ తన ప్రాణాన్ని మనకోసం సిలువలో అర్పించే వరకు దేవుని రాజ్య స్థాపనకు కృషిచేశారు. అటువంటి క్రీస్తుని జీవితాన్ని మార్గదర్శకం గా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
అటువంటి క్రీస్తుని అనుసరించడం లో తంబి మనందరికీ ఆదర్శం అని తెలిపారు. బ్రదర్ జోసఫ్ తంబి తన అనుదిన జీవితం ద్వారా పరిపూర్ణముగా క్రీస్తును అనుసరించారు. చిన్న నాటినుండే దేవుని యందు భయభక్తులు కలిగి, దేవుని వాక్యాన్ని పాటిస్తూ పఠిస్తూ, తన కుటుంబం లో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నా కూడా ఏ మాత్రం వెనుకంజ వేయకుండా దేవుని సేవ చేయాలన్న
దృక్పథం లో ముందుకు సాగారు. ప్రతి ఒక్కరికోసం ప్రార్థిస్తూ, అవసరతలో ఉన్నవారికి సహాయం చేస్తూ, స్వస్థతలు కలిగిస్తూ అందరితో ఐక్యమై, శాంతి స్థాపనకు కృషిచేశారు. దేవుని గురించి బోధిస్తూ, అనునిత్యం జపమాల పాటిస్తూ, పఠిస్తూ అందరిని దివ్యబలిపూజకు నడిపించిన మహనీయుడు. కుల, మత బేధాలు లేకుండా అందరినీ ప్రేమించారు.
ఈ క్రమం లో ఎన్నో అవమానాలు, నిందలు, కష్టాలు ఎదురైనా క్రీస్తుని మాత్రం వీడలేదు. దేవుడు మన పాపాల కొరకై సిలువలో పంచాగాయాలతో ఎంత శ్రమనొందారో తంబి కూడా అంతటి అదృష్టాన్ని పొందుకున్నారు. పంచగాయాలను అనుభవించారు.
తంబి జీవించినంత కాలం క్రీస్తుని విడనాడని ఆయనజీవితం మనకు సుమాతృక. పూజానంతరం తంబి పుణ్య క్షేత్ర రెక్టర్ రెవ. ఫాదర్ జోసఫ్ పాలడుగు మాట్లాడుతూ ఈ తొమ్మిది రోజుల నవదిన ప్రార్ధనలు ఇంత ఘనంగా జరగటానికి సహకరించిన పెద్దఅవుటపల్లి విచారణ లోని ప్రతి గ్రామ సంఘస్థులకు కృతజ్ఞతలు తెలియచేశారు. రేపటి రోజునుండి మొదలవుతున్న మూడు రోజుల వేడుకలకు సర్వం సిద్ధమైందని, అన్ని పనులు పూర్తయ్యాయని, 13, 14, 15 తేదీలలో జరుగు పూజా కార్యక్రమాలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలను కూడా విజయవంతం చేయాలని కోరారు. అనుకూల వాతావరణానికి ప్రార్థించమని, తంబి ప్రార్థనా సహాయముతో ఈ పండుగ పెద్ద ఎత్తున జరగాలని కోరుకుందామని, ఏ సాతాను శోధనలు లేకుండా, ఎటువంటి ఆటంకం జరగకుండా ప్రతి ఒక్కరు ప్రార్థించాలని విజ్ఞప్తి చేశారు.

# అజాత శత్రువుకు అరుదైన గౌరవం - భాషా సాంస్కృతిక శాఖ ఉప సంచాలకలుగా పెంచలయ్య



**జనసముద్రం న్యూస్,చిన్న వాల్తేర్, విశాఖపట్నం,13,జనవరి,**
సాంస్కృతిక శాఖ రంగానికి ఎనలేని సేవ చేస్తున్న డి. పెంచలయ్యకు అరుదైన గౌరవం దక్కింది. భాషా సాంస్కృతిక ఉప సంచాలకలుగా నియమితులైన పెంచలయ్యకు సర్వత్రా అభినందనలు వెల్లువవుతున్నాయి. సాంస్కృతిక శాఖలో సహాయ సంచాలకులుగా ఉన్న పెంచలయ్య కొత్త బాధ్యతలు వహించినందుకు సాంస్కృతిక రంగం హర్షధ్వానాలుతో ముంచెత్తుతోంది. 1995 జూలై 3న ఐఏఎస్ డా.రమణాచారి కాలంలో డా.సి.నారాయణ రెడ్డి సాంస్కృతిక మండలి చైర్మన్ గా ఉండగా సాంస్కృతిక మండలి లోకి వచ్చిన పెంచలయ్య అంచెలంచెలుగా ఎదిగి ఇప్పుడు భాషా సాంస్కృతిక ఉప సంచాలకుని పదవికి నియమితులయ్యారు. 5వ సారి డిడి పదవిని ( ఐదు సార్లు పదోన్నతులు )పొందిన తొలి వ్యక్తి కూడా పెంచలయ్య కావడం విశేషం.
కడప జిల్లా రాజంపేట వీరి స్వగ్రామం. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ లో ఎంఎ చదివిన పెంచలయ్య 1992లో గ్రూప్ 2 లో ఉత్తీర్ణత చెంది 1995లోఉద్యోగం..వివాహంరెండూఅందిపుచ్చుకుని ఉత్తమ ప్రతిభతో ఉన్నతాదికారుల మన్ననలతో ముందడుగు వేస్తూ సాగారు.సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ నుండి సాంస్కృతిక శాఖ ఉప సంచాలకులు గా బాధ్యతలు స్వీకరించిన పెంచలయ్య ఆచార్య కేవీ రమణాచారి వద్ద, పూర్వ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ పి.ఆర్.వో గొట్టేటి రామచంద్రరావు తదితరుల నుండి పరిపాలనాపర అంశాల్లో మెళకువలు తెలుసుకుని అంచెలెంచెలు గా పెంచలయ్య ఎదిగారు. శత రూప పేరుతో 100 రోజుల సాంస్కృతిక కార్యక్రమమును 2008 లో పెంచలయ్య వ్యాఖ్యానం లో సాగి తనదైన శైలి నిర్వహణ బాధ్యతలతో 100 రోజుల పాటు సాంస్కృతిక శాఖ అధికారికంగా నిర్వహించడం విశేషం. ఇది ఉమ్మడి రాష్ట్రం లోని అన్ని జిల్లాల కళాకారులకు చోటిచ్చి విజయవంతం చేయడం పెంచలయ్య కు ప్రత్యేక గౌరవాన్ని, ప్రఖ్యాతినీ తెచ్చిపెట్టింది. ఇలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం, నిర్వహింపజేయడం తో పాటూ స్వయంగా వ్యాఖ్యాతగా కూడా వ్యవహరించి ఆయా కార్యక్రమాల విశేష విజయానికి ముఖ్య కారకాలుగా పెంచలయ్య ముందుండేవారు. రాష్ట్రం లో ఉన్న 15 సంగీత నృత్య కళాశాలకు పెంచలయ్యే ఇంచార్జి. సాంస్కృతిక శాఖ సంచాలకులు మల్లిఖార్జున రావు ఆశీస్సులు, సాంస్కృతిక శాఖ చైర్మన్ తేజస్విని సహకారం, ప్రోత్సాహం ప్రోద్బలంతో ఈ కొత్త బాధ్యతల్లో పెంచలయ్య సాంస్కృతిక సేవ మరింత సమర్థవంతంగా, సాంస్కృతిక రంగ వైభవం కు, కళారంగకోవిదలకు బాసటగా నిలుస్తారని కళాకారులు, నిర్వాహకులు ఆశిస్తున్నారు.
పెంచలయ్యకు నూతన బాధ్యతలు మరింత ఉన్నతినిఇచ్చివారి గౌరవాన్ని ఇనుమడింపజేస్తాయని ఆశిస్తున్నారు.

# సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే . రూ.1.5 కోట్లతో లింగయ్య చెరువును ఆధ్యాత్మిక పార్కుగా అభివృద్ధి.

**జనసముద్రం న్యూస్**
**ఏలూరు జిల్లా జనవరి 12 ద్వారకాతిరుమల.**
సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే గోపాలపురం మద్దిపాటి వెంకట రాజు అన్నారు.ద్వారకాతిరుమల మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో పి.వి.వి ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు హాజరయ్యారు. అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఆయా శాఖల అధికారులు తమ తమ శాఖల ద్వారా మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అందిస్తున్న సేవలను, పనులకు సంబంధించి గణంకాలతో సహ వివరించారు.
ప్రజా ప్రతినిధులు పంచాయతీలలో సమస్యలను అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు అవృవద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కార్యదర్శులు గ్రామంలో క్లోరినేషన్ ట్యాంక్ క్లీనింగ్ చేపట్టాలని, వ్యవసాయానికి సంబంధించి సొసైటీ సెక్రటరీలు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి మండల స్థాయిలో పనిచేయాలని సూచించారు.







గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలి . ఇప్పటికే మండలంలో ఒక్క సంవత్సరం కాలంలో 25 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేశామని , జిల్లాలో అన్ని మండలాల కన్నా ద్వారకాతిరుమల మండలానికి అత్యధికంగా 15 కోట్లు నిధులు తీసుకొచ్చామని అలాగే రెండు కోట్ల రూపాయలు నిధులుతో అభివృద్ధి పనులకు ప్రపోజల్ సిద్ధం చేశామని అన్నారు. 1.50 కోట్లతో ద్వారకాతిరుమల లింగయ్య చెరువును త్వరలో ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేస్తామని. సంక్రాంతి వెళ్లిన వెంటనే ద్వారకా తిరుమలలో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా గుడి సెంటర్లో పూర్తిస్థాయిలో రోడ్ల ప్రక్షాళన చేస్తామని ఎమ్మెల్యే అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొండాడ మోహిని వెంకన్న బాబు, డిప్యూటీ ఎంపీడీవో రామనాథ్,జడ్పీటీసీ శామ్యూల్, ఎస్సై టి. సుధీర్ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, లంకా సత్యనారాయణ , ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు ,రామన్న గూడెం సొసైటీ చైర్మన్ బొబ్బ రాము , గుండుగోలను కుంట సొసైటీ చైర్మన్ అద్దంకి రామచంద్రశేఖర్ , గుణ్ణం పల్లి సొసైటీ చైర్మన్ అక్కిశెట్టి సుధాకర్ సీనియర్ నాయకులు ఏపూరి దాలయ్య , దేవరపల్లి వీరస్వామి చౌదరి , ఇమ్మడి రత్నజి మట్టపర్తి రూపేష్ కుమార్ , మండల ఐ టి డి పి అధ్యక్షులు ఏపూరి కిషోర్ ,స్థానికనాయకులువివిధ శాఖల అధికారులు,సొసైటీ సెక్రటరీలు, నాయకులు పాల్గొన్నారు.





# భక్తుల కోరిన కోర్కెలు తీర్చే అజ్జయ్య స్వామి.

-101 నిమ్మకాయ హారంతో మొక్కుబడులు తీర్చుకున్న భక్తులు.
- అజ్జయ్య స్వామికి రకరకాల పుష్పాలంకరణ.
-దుష్టశక్తులను పటాపంచలు చేసే నాగప్పజ్జ.




**కుందుర్పి జనవరి 12, జనసముద్రం న్యూస్:**
మండల కేంద్రమైన కుందుర్పి లో అజ్జయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి సోమవారం, గురువారం అమావాస్య, పౌర్ణమి ఎంతో వైభవంగా పూజలు నిర్వహిస్తారు. స్వామివారికి ఐదు రకాల పండ్లు, ఐదు రకాల పువ్వులు, పాలు పెరుగు తో అభిషేకం చేసి స్వామివారిని దర్శించుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవారు, మరియు దుష్ట శక్తులు ఆవహించి ఉంటే స్వామివారు వాటిని చేసి నయం చేస్తాడని భక్తులు గట్టి నమ్మకం.
సంతాన భాగ్యం లేని వారికి సంతానం కల్పించడంలో గొప్ప మహనీయుడు. ఈ మేరకు 30 మంది దాకా భక్తులు వచ్చి స్వామికి భజనలు చేపట్టారు.
ఈ సందర్భంగా భక్తాదులు స్వామివారిని అష్టైశ్వర్య, నిండు జీవితాలతో చల్లగా దీవించాలని స్వామివారిని అనుగ్రహం పొందారు.

# ఎంఆర్సీ కి బీరువా బహుకరణ.



**పుల్లల చెరువు,జనవరి 13 జనసముద్రం న్యూస్.**
తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం(టి ఎన్ యుఎస్) మార్కాపురం జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.శ్రీనివాసులు మండల విద్యావనరులకేంద్రానికిసోమవారంబీరువాను బహుకరించారు. మండల విద్యాశాఖాధికారి 1 ముద్దర్ల. వెంకట భాస్కర్ సమక్షం లో బీరువాను అందజేశారు.ఈ కార్యక్రమంలో టి .ఎన్ యుఎస్ సంఘ రాష్ట్ర మైనారిటీ కన్వీనర్ రెహమాన్, మార్కాపురం జిల్లా గౌరవాధ్యక్షులు బాలగురువులు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రేపటి నుంచి శ్రీవారి క్షేత్రంలో సంక్రాంతి సంబరాలు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 12 ద్వారకా తిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజులు సంస్కృతి , సంప్రదాయాలు ఉట్టి పడేలా సంక్రాంతి సంబరాలను నిర్వహించనున్నారు.14 న బుధవారం భోగి పండుగ సందర్భంగా ఆలయ తూర్పు రాజగోపురం వైపున ఉన్న ఖాళీ ప్రదేశంలో కోలాట నృత్యాలు, హరిదాసులు, బుడబుక్కల వేషధారణలతో ప్రత్యేక కార్యక్రమాలు జరుపుతామన్నారు.15న గురువారం సంక్రాంతి పండగ సందర్భంగా ఆలయంలో నిత్యార్జిత కల్యాణాలు, ఆర్జిత సేవలను రద్దు చేస్తున్నట్లు తెలిపారు.16న శుక్రవారం కనుమ పండుగ సందర్భంగా దొరసానిపాడులో శ్రీ వెంకటేశ్వర స్వామివారికి కనుమ ఉత్సవాన్ని ఎంతో ఘనంగా నిర్వహిస్తామన్నారు.
ఆరోజు మధ్యాహ్నం 2 గంటలకు స్వామివారు ఆలయం నుంచి మేళ తాళాలు ,మంగళ వాయిద్యాలు, కోలాట నృత్యాల నడుమ దొరసానిపాడుకు బయలుదేరి వెళ్తారని అక్కడ గ్రామోత్సవం అనంతరం కనుమ మండపంలో ఈ ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో వై. భద్రాజి తెలిపారు.

# క్షేత్ర పురవీధుల్లో ఊరేగిన శ్రీనివాసుడు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 12 ద్వారకాతిరుమల.**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని ఉభయ దేవేరులు, గోదాదేవితో శ్రీవారు సోమవారం క్షేత్ర పురవీధుల్లో ఊరేగారు.తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. తొలుత ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లుతో పాటు గోదాదేవి ఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులిచ్చారు.అనంతరం శ్రీవారి వాహనం ఆలయ ప్రధాన రాజగోపురం మీదగా క్షేత్ర పురవీధుల్లో గజలక్ష్మి, అశ్వాముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో స్వామివారి ని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం ఆలయ ప్రధాన కూడలిలోని ధనుర్మాస మండపంలో స్వామి , అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు





**పుల్లల చెరువు, జనవరి 13 జన సముద్రం న్యూస్.**
సంక్రాంతి పండుగ పేరుతో మండల పరిధిలో గ్రామా ల్లో ఎవరైనా కోడి పందాలు, పేకాట శిబిరాలు నిర్వహించటం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని ఎస్సై సంపత్ కుమార్ హెచ్చరించారు. మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సోమవారం ఎస్సై సంపత్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలకు ఎటువంటి అనుమతులు లేవని తెలిపారు.గతంలో కోడి పందెలు నిర్వహించిన పాత నేరస్తులపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు చెప్పారు.గ్రామాల్లో ఎవరైనా ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా ప్రవర్తించిన,గ్రామాల్లో అలజడిలు సృష్టించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.అలా కాదని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# వివేకానంద ఆశయాలను యువత పుణికి పుచ్చుకోవాలి.. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి







**జనసముద్రంన్యూస్, మాచర్ల, జనవరి12;**
స్వామి వివేకానంద ఆశయాలను నేటి యువత పుణికిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. సోమవారం పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా పాల్గొని, మెయిన్ రోడ్డులో ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి నందు జరిగిన వేడుకల్లో పాల్గొని, చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, ఎమ్మెల్యే స్వయంగా రక్తదానం చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., దేశ గతిని, స్థితిని మార్చడానికి యువతరం ప్రాముఖ్యతను చాటి చెప్పిన గొప్ప దార్శనికులు స్వామి వివేకానంద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# టిడిపి కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుంది ఎమ్మెల్యే మద్దిపాటి.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జనవరి 12 ద్వారకా తిరుమల.**

ద్వారకాతిరుమల మండలం రామన్నగూడెం గ్రామపంచాయతీకి చెందిన కూచంపూడి నాగు ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందారు.వారికి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ సొమ్ము రూ. 5 లక్షల రూపాయలు మంజూరు చేసి బ్యాంకు ఖాతాలో జమ చేశారు.దానికి సంబంధించిన మంజూరు పత్రాలను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వారి కుటుంబ సభ్యులకు ద్వారకాతిరుమలలో అందజేశారు.తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కార్యకర్తలకు అండగా ఉంటుందని వారి కుటుంబానికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు కి, యువ నాయకులు నారా లోకేష్ కి, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ , ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు ,రామన్న గూడెం సొసైటీ చైర్మన్ బొబ్బ రాము , జడ్పీటీసీ శ్యాముల్లు , రాజమండ్రి పార్లమెంట్ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీపీ యేపూరి దాలయ్య ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ ,మండల తెలుగు రైతు అధ్యక్షులు పాకలపాటి మాణిక్యాల రావు ,మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరికిషోర్ ,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి పెండ్లి విజయ్ , గుణ్ణం రవి , తిమ్మాపురం ఎంపీటీసీ సభ్యులు కొయ్యలమూడి వెంకట సరిత, బోట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 18నఖమ్మం నగరంలో జరిగే సిపిఐ శత వసంతాల వేడుకలను జయప్రదం చేయండి

**- భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు**
**- సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు,**
**- సిపిఐ ఏరియా కార్యదర్శి కామ్రేడ్ చక్రవరం సత్యనారాయణ రాజు పిలుపు**

**జనసముద్ర న్యూస్,**
**పల్నాడు జిల్లా, నరసరావుపేట, జనవరి 12:**

నర్సరావుపేట పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ జనవరి 18వ తేదీన ఖమ్మం నగరంలో సిపిఐ శత వసంతాల వేడుకలను ఘనంగా జరగనున్నాయని దానికి కార్యకర్తలందరూ నరసరావుపేట నియోజకవర్గ నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.
100 సంవత్సరాల ప్రస్తానంలో ఎన్నో పోరాటాలు, ఎన్నెన్నో త్యాగాలు చేసిందని భూమి కోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం పోరాడిన పార్టీ సీపిఐ అని, సంపూర్ణ స్వతంత్రం కావాలని నినదించిన పార్టీ సిపిఐ అని వారన్నారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, సిపిఐ మండల కార్యదర్శి కోయి శ్రీను, రోడ్డ అంజిరెడ్డి, సిపిఐ పట్టణ కార్యదర్శి




ఎస్కే చిన్న జాను సైదా, సిపిఐ నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అడవికి దొంగలు అధికారుల,అంధకాసురుల?
## జాతీయ రహదారి పక్కనే పడేసిఉన్న పట్టించుకొని అటవీ అధికారులు

**ఖానాపూర్ నియోజకవర్గం**
**జన సముద్రం న్యూస్ జనవరి 12**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నొ వేల కోట్ల రూపాయలతో మొక్కలు నాటుతుంటే అక్రమార్కులు, ఆక్రమణదారులు చెట్లు నరికివేస్తూ కలప రవాణాకు పాల్పడుతున్నారు.
సమీప కవ్వాల్ అడవుల్లో ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా అధికారుల అండ దండలతో వారు చాలా విలువైన టేకు కలప చెట్ల నరికివేత మాత్రం ఆగడం లేదు. .
పర్యవేక్షించాల్సిన అటవీ అధికారులు మామూలుగా తీసుకోవడంతోపచ్చనిచెట్లు అంతరించిపోతున్నాయి. ఉమ్మడి జిల్లా లోనీ ఖానాపూర్ జన్నారం రెండు డివిజన్లున్నాయి. ప్రధానంగా కవ్వాల్ పుల్ల రక్షణ ప్రాంతంలోని జన్నారం పరిధిలో అడవులు విస్తరించి ఉన్నాయి. జిల్లాలోని అటవీ ప్రాంతంలో టేకు చెట్లు




ఉండడం వలన అటవీ శివారులోని చెట్లను నరికివేస్తున్నారు. అధికారుల ఉదాసీనత వల్ల అటవీ సంపద అంతరించిపోతోంది.రెండేళ్ల క్రితం
అటవీశాఖలో కాలేశ్వరం జోనల్ వ్యవస్థలో భాగంగా చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు (సీసీఎఫ్) తోపాటు డాగ్ స్క్వాడ్ నీ ఏర్పాటు చేశారు. సీసీఎఫ్ ఏర్పాటుతో జిల్లాలో పర్యవేక్షణ పెరుగుతుందని అంతా భావించారు. కానీ ఇప్పటికీ బీట్ ఆఫీసర్లతోనే జరుగుతోంది. డివిజన్లోని మూడు ప్రధాన రేంజ్ ఆఫీసర్లు ఉన్నప్పటికీ ఎఫ్ ఆర్వోలు డీఎఫ్వో పరిధిలో ఉన్నాయి. అటవీ విస్తీర్ణం ఎక్కువగ డీఎఫ్వో నుంచే పర్యవేక్షణ జరుగుతోంది. దీంతో జిల్లాలోని అటవీ గ్రామాల పరిధిలో ఎలాంటి ఫిర్యాదులు వెళ్లినా డీఎఫ్వో ఆదేశాలు వచ్చే వరకు వేచిచూడాలి. తక్షణ స్పందనకు స్థానిక అధికారులు మా పరిధి కాదంటూ చేతులెత్తేస్తున్నారు. దీంతో అక్రమార్కులు ఆడిందే ఆటగా మారుతోంది. ఇప్పటికైనా స్పందించి స్థానిక బీట్ ఆఫీసర్లను కాకుండా కొత్తగా వచ్చే నాన్ లోకల్ బీట్ ఆఫీసర్లు నియమించి అంతరించిపోతున్న వన సంపదను కాపాడాలని స్థానిక ప్రజలు డివిజన్లోని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు




# మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయ్ అంటే ఒక సుమతీ శతకం..!
## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి

**జనసముద్రంన్యూస్, రెంటచింతల, జనవరి12:**



సంస్కరణల కర్త, మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి అంటే ఒక సుమతీ శతకం లాంటి వారు అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మాందరెడ్డి కొనియాడారు. సోమవారం పల్నాడు జిల్లా రెంటచింతల మండల పరిధిలోని రెంటాల గ్రామంలో వాజ్ పేయ్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., దేశ రక్షణ, వాణిజ్య, సాంకేతిక, విదేశ దౌత్యపరమైన అంశాల్లో వాజ్ పేయ్ అందించిన సేవలు శ్లాఘనీయన్నారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన్ కింద దేశ వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో నూతన రహదారులు, మౌళిక వసతుల కల్పన నేటికీ వాజ్ పేయ్ పేరుతో జరగడం అభినందనీయమన్నారు. మిత్ర దేశాలతో మైత్రీ.., శత్రు దేశాలతో శాంతిని కొరుకున్న గొప్ప కర్మయోగి అని ప్రశంసించారు. అనంతరం స్థానికంగా ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి ఎండోమెంట్ ద్వారా మంజూరైన రూ.2.20 కోట్ల నిధుల వినియోగంపై స్థానిక నాయకులతో చర్చించారు. స్వామీ వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ గా సంజనా సిన్హా నియామకం



**జనసముద్రంన్యూస్,జిల్లా, నరసరావుపేట, జనవరి 12:**

పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ గా సంజనా సిన్హా ను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

# నాగమణి కుటుంబానికి టీఎస్ యుటిఎఫ్ సంక్షేమనిధి చెక్ ను అందజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్




**జనసముద్రం న్యూస్ జనవరి 12: డిండి :**

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో కాంట్రాక్టు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ టీఎస్ యుటిఎఫ్ సభ్యురాలైన పోతం నాగమణి ఇటీవల మరణించారు.టీఎస్ యుటిఎఫ్ సంఘం తరపున నాగమణికి మంజూరైన ఆరులక్షల రూపాయల ఎఫ్డబ్ల్యూఎఫ్ చెక్కును ఆ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో దేవరకొండలోని రిటైర్డ్ ఉపాధ్యాయుల సంఘం భవనంలో శాసనసభ్యులు నేనావత్ బాలూనాయక్ సోమవారం నాగమణి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాగమణి మృతి పట్ల శ్రద్ధాంజలి ఘటించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.నాగమణి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా ఎమ్మెల్యే బాలు నాయక్ లక్ష రూపాయలు ప్రకటించారు.టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి,ఉపాధ్యక్షులు ఎం.రాజశేఖర్ రెడ్డి, కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం,నల్లగొండ జిల్లా కన్వీనర్ గేర నరసింహ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దహన సంస్కారాలకు కూడా చేయూత లేని కేజీబీవీ సీఆర్టీలను,పెన్షన్ లేని సీపీఎస్ టీచర్లకు ఆసరాగా,మానవతా సాయం కోసం ప్రత్యేక పరామర్శే ఎఫ్డబ్ల్యూఎస్ నిధి అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు, దేవరకొండ డివిజన్ నాయకులు,డిండి మండల బాధ్యులు, నాయకులు,కెజిబివి బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రాంబాబు మృతి తీరని లోటు
## - కుటుంబానికి కొవ్వాసు జగదీశ్వరి దంపతుల భరోసా

**జనసముద్రం న్యూస్ ,పోలవరం, జనవరి 12:**



ప్రజా గొంతుకగా, నిత్యం ప్రజా సమస్యలపై కలం పట్టిన 'స్వదేశీ రాయబారి' రిపోర్టర్ కుంజం రాంబాబు అకాల మరణం పట్ల ఏపీ స్పోర్ట్స్ అథరిటీ (SAP) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ నాయక్ దంపతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
సోమవారం కమ్మరిగూడెంలోని రాంబాబు నివాసానికి చేరుకున్న జగదీశ్వరి దంపతులు, ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి అశ్రునయనాల మధ్య ఘన నివాళు లర్పించారు.

**కుటుంబానికి అండగా ఉంటాం:**

రాంబాబు మృతితో ఒక నిబద్ధత కలిగిన జర్నలిస్టును కోల్పోయామని, ఆయన మరణం ఆ కుటుంబానికే కాకుండా జర్నలిస్ట్ రంగానికి కూడా తీరని లోటని వారు పేర్కొన్నారు. ఆపదలో ఉన్న కుటుంబానికి తామున్నామనే భరోసా ఇస్తూ, అంత్యక్రియల (మట్టి) ఖర్చుల నిమిత్తం తక్షణ సాయంగా 5,000 రూపాయల నగదును అందజేశారు. కేవలం తక్షణ సాయంతోనే ఆగిపోకుండా, భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలకు మరియు ఆ కుటుంబ సంక్షేమానికి పూర్తి స్థాయిలో ఆర్థిక భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చారు.

**ప్రగాఢ సానుభూతి:**

కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చిన జగదీశ్వరి దంపతులు.. రాంబాబు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మృతుని కుటుంబ సభ్యులతో పాటు స్థానిక నేతలు, తోటి జర్నలిస్టులు పాల్గొన్నారు.

# తండ్రి అయ్యే వేళే తుది శ్వాస పుట్టిన కూతురికి నాన్న ముఖం కూడా చూపని విధి



**జనసముద్రం న్యూస్ /కోరుట్ల నియోజకవర్గ ప్రతినిధి:**

గుండెలు పగిలే విషాదం ఇది. మహారాష్ట్రలోని సతారా జిల్లాకు చెందిన ఆర్మీ జవాన్ ప్రమోద్ విధి చేతిలో బలయ్యారు. భార్య ప్రసవానికి సమయం దగ్గరపడటంతో పితృత్వ సెలవులు తీసుకుని గ్రామానికి వచ్చిన ప్రమోద్, ఆమెను ఆస్పత్రిలో చేర్చి తిరిగి బైకుపై వెళ్తుండగా ఘోర రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారు. ఆయన కన్నుమూసిన మూడు నుంచి నాలుగు గంటల వ్యవధిలోనే భార్య ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆనందంగా మారాల్సిన ఆ క్షణం, కుటుంబానికి తీరని విషాదంగా మారింది. భర్త మరణ వార్త విన్న భార్యను, పసికందుతో పాటు బంధువులు శ్మశానానికి తీసుకువచ్చారు. స్ట్రెచర్‌పైనే ఉండి, చివరిసారిగా భర్త ముఖాన్ని చూసిన ఆ దృశ్యం అందరి కళ్లను తడిపించింది. పుట్టిన వెంటనే తండ్రిని కోల్పోయిన ఆ చిన్నారి, నాన్న ఎలా ఉంటాడో కూడా చూడలేకపోయింది. దేశ రక్షణ కోసం విధి నిర్వహించిన సైనికుడి జీవితం ఇలా అర్ధాంతరంగా ముగియడం ప్రతి ఒక్కరి మనసును కలిచివేసింది. విధి ఎంత క్రూరమో చాటే ఈ ఘటన, ఆ కుటుంబానికి తీరని లోటుగా మిగిలిపోయింది.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram